జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -65 | ఆదివారం 24 -12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

ఖాన్.సార్" అడ్డాలో ఎగిరిన డైనో సర్ జెండా

పివికి ఘనంగా నివాళి అర్పించిన గుత్తా

బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంసలు

నల్లగొండ,డిసెంబర్24

మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మరించుకు న్నారు. నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బహుముఖ ప్రజ్ఞాశాలి, అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడే గొప్ప మేధావి పీవీ నరసింహా రావు అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు ఎనలేని సేవ చేశారన్నారు. దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేస్తాం

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో సమస్యలు

సిఎం రేవంత్ రెడ్డితో నేరుగా చర్చించిన డ్రైవర్లు

వారికి అండగా ఉంటామని సిఎం రేవంత్ హామీ

నేడు కలెక్టర్లతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం లక్ష్యంగా చర్చ
- ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో సమస్యలపై అర్జీల స్వీకరణ
- అక్కడికక్కడే పరిష్కరించేలా కలెక్టర్లకు దిశానిర్దేశం

శాంతిభద్రతల పరిరోణకు ప్రత్యేక చర్యలు

ఆర్థిక, స్థిరాస్తి నేరాలు ఎక్కువగా నమోదు

గతేడాదితో పోలిస్తే 8శాతం పెరుగుదల

శాంతిభద్రతల పరిరోణకు ప్రత్యేక చర్యలు

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్23 **జనవాహిని**

గత ఏడాదితో పోలిస్తే 8 శాతం క్రైమ్ రెట్ పెరిగిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. మరికొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలోకి అడుగిటున్న సందర్భంగా 2023 ఏడాదిలో నమోదైన నేరాలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వివరాలు వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..కమిషనరేట్ పరిధిలో గతేడాదితో పోలిస్తే ఈసారి సైబర్ క్రైమ్ కేసులు పెరిగాయని చెప్పారు. అలాగే, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై హత్యాయత్నం కేసులో సైతం దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. సైబరాబాద్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు మరింత పకడ్బందీగా పని చేస్తామని సీపీ పేర్కొన్నారు. ఆర్థిక, స్థిరాస్తి నేరాలు

- మిగతా 2లో పేజీలో

కొత్త పార్టీ ప్రకటించిన జెడి లక్ష్మీనారాయణ

జై భారత్ నేషనల్ పార్టీగా అవతరణ

వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచి పోటీకి సిద్ధం

నైపుణ్యతకు నిదర్శనంగా వైఎస్ఆర్ జిల్లా కలెక్టరేట్

- పునరుద్ధరించిన కలెక్టరేట్ భవనానికి ప్రారంభోత్సవం
- అగ్నిమాపక ఉపకరణాల ప్రారంభోత్సవం
- దివ్యంగులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ స్కూటర్ల పంపిణీ
- రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేత

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనుడు పివి

తెలంగాణ భవన్‌లో నివాళి అర్పించిన భట

న్యూఢిల్లీ,డిసెంబర్24 **జనవాహిని**

తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు వర్ధంతి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై నివాళులర్పించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ..

పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ సొంతమన్నారు. విద్యా వ్యవస్థ, అనేక సామాజిక మార్పులకు ఎంతో కృషి చేశారన్నారు. పీవీ నరసింహారావు లాంటి గొప్ప వ్యక్తి తెలంగాణలో పుట్టడం అందరికి గర్వకారణమన్నారు. మొట్టమొదటి సారి గురుకుల పాఠశాలల రూపకల్పన ఘనత పీవీ కే దక్కుతుందన్నారు. భూ సంస్కరణలు అమలు చేసిన చేసిన సాహసి పీవీ నరసింహారావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు లాంటి శక్తివంతమైన

- మిగతా 2లో పేజీలో

ఎన్నికల హామీలను అమలు చేస్తాం

- ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం
-అప్పులు ఉన్నా హామీలను నెరవేరుస్తాం
-క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పొంగులేటి హామీ

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు వందశాతం పూర్తి చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండలం, పాలేరు గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, క్రిస్టమస్ బహుమతుల పంపిణీ చేశారు.

పివికి భారతరత్న ఇచ్చి గౌరవించాలి

నివాళి అర్పించిన మాజీమంత్రి కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్23 **జనవాహిని:** తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహరావు వర్ధం తి సందర్భం గా..పీవీ ఘాట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఇతర నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు వారికి, తెలంగాణ

- మిగతా 2లో పేజీలో

ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం

హైదరాబాద్,డిసెంబర్24 **జనవాహిని** : తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ముగిసింది. శీతాకాల విడిది నిమిత్తం ఈ నెల 18న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూదాన్ పోచంపల్లిని సందర్శించారు. గత రాత్రి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం హకీంపేట్‌లో రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అధికారులు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక విమానంలో ఆమె ఢిల్లీ బయల్దేరారు. ఆమె రాకతో బొల్లారం పరిసరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

నేడు కలెక్టర్లతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్,డిసెంబర్23 :తెలంగాణ ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. ప్రజల్లోకి వెళ్లేందుకు వారి సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇప్పటికే 'ప్రజా వాణి' పేరుతో ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తుండగా, పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి, అక్కడే సమస్యలకు పరిష్కారం చూపేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ప్రజాపాలన పేరుతో ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు, పది రోజుల పాటు ప్రజాపాలన పేరుతో ప్రత్యేక కార్యక్రమా నికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక యంత్రాంగం, గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోనుంది.

వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా కసరత్తు చేస్తోంది. ఆదివారం కలెక్టర్లతో జరిగే సమాశంలో ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత తొలిసారి సిఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో భేటీ కాబోతున్నారు. ఈ సమావేశంలో పలు అంశాలతో పాటు ప్రబుత్వం కొత్తగా నిర్వహించ బోయే ప్రజాపాలనపైనా మార్గనిర్దేశనం చేసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 24న ఆదివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు. ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులు, భూ రికార్డులతో ముడిపడిన సమస్యలు, కౌలు రైతుల గుర్తింపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి తదితర పథకాల అమలుపై వారితో చర్చించనున్నారు.

ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై తగిన సమాచారంతో సమీక్షకు హాజరు కావాల్సిందిగా శుక్రవారం కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.గ్రామ స్థాయిలో విద్య, వైద్యం, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా అధికారులు గ్రామాలకు వెళ్లి నేరుగా ప్రజలతో మాట్లాడనున్నారు. తొలుత పది రోజుల పాటు గ్రామస్థాయిలో ప్రజాపాలన నిర్వహించనుంది. ఆ తర్వాత అవసరమైతే మరోసారి నిర్వహించడంపై ఆలోచన చేస్తోంది. ఆరు గ్యారెంటీల లబ్దిదారుల ఎంపికకు ఈ నెల 28 నుంచి దరఖాస్తుల స్వీకరించాలని నిర్ణయించింది. రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2,500 నగదు బదిలీ, పెన్షన్ల పెంపు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల నగదుసాయం, కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులు స్వీకరించనుంది. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సమీక్షలు, సమావేశాలతో బిజీగా ఉంటూనే, ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా పాలన అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. రోజురోజుకో సరికొత్త కార్యక్రమాల్లో పాలన సాగిస్తూ.. ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 'ప్రజా వాణి' నిర్వహిస్తున్నారు. ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తొలి రోజు నుంచే విశేష స్పందన లభిస్తోంది.

భూసమస్యలు, రెండు పడక గదుల ఇళ్లు మంజూరు, నిర్మాణం, వివిధ రకాల పింఛన్లకు సంబంధించిన వినతులే ఎక్కువగా వస్తున్నాయి. మండల స్థాయిలో పరిష్కార మయ్యే సమస్యల కోసం ప్రజలు వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ ప్రజా భవన్ కు వస్తున్నారు. దీంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 'ప్రజా పాలన'కు శ్రీకారం చుట్టారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేస్తాం

హైదరాబాద్,డిసెంబర్23

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోడ్రైవర్లకు కష్టాలు మొదలయ్యాయి. దీంతో తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. నాపంల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో గిగ్ వర్కర్స్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సీఎం రేవంత్ చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ఎన్నికల ముందు గిగ్ అండ్ ఎ÷-లాట్ ఫార్మ్ వర్కర్లకు న్యాయం చేస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు శనివారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్విగ్గి, జొమాటో, ఆటో డ్రైవర్లు, గిగ్ ఎ÷-లాట్ ఫార్మ్ కిందకు వచ్చే ఓలా, ఊబర్, ర్యాపిడో, పోర్టర్, స్విగ్గి, జోమాటో తదితర కంపెనీలో పనిచేస్తున్న వర్కర్లు పాల్గొన్నారు. అయితే మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యాలు కల్పించటం వల్ల ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో గిగ్ వర్కర్లు సీఎం రేవంత్‌కు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 20 వేల గిగ్ వర్కర్లు ఉండగా.. తమకి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఎంను కోరినట్టు సమాచారం. రాజస్థాన్ తరహా గిగ్ ప్లాట్ ఫార్మ్ కార్మికుల సంక్షేమ బిల్లు తేవాలని వర్కర్లు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కారరిస్తామన్న ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా తెలంగాణ సీఎం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెచ్చారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. అయితే ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లు, ఉబర్, ఓలా సిబ్బంది ఉపాధి కోల్పోయారు. దీంతో వారంత మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలంటూ ఆందోళనలు చేపట్టి బస్ భవన్ ముట్టడికి యత్నించారు. ఈ క్రమంలో వారి పరిస్థితిని అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి నేడు సమావేశమయ్యారు. ఆటోడ్రైవర్ల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తామని ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వారి సమస్యలు విన్న సీఎం ఆటో, ఊబర్, ర్యాపిడో, ఓలా వర్కర్ల కోసం ఎటువంటి నిర్ణయం తీసుకుంటారు, ఎలాంటి భరోసా కల్పించనున్నారనేది ప్రాధాన్యతను సంతరించుకుంది. కేబినెట్‌తో చర్చించి.. ఆటో డ్రైవర్లకు, గిగ్ వర్కర్లకు ఓ పథకాన్ని ప్రకటించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

నైపుణ్యతకు నిదర్శనంగా వైఎస్ఆర్ జిల్లా కలెక్టరేట్

కడప,డిసెంబర్23:నైపుణ్యతకు, నాణ్యతకు నిలువెత్తు నిదర్శనం.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టరేట్ అని.. పుష్కలమైన పరిపాలన వనరులకు కేంద్ర బిందువుగా రాష్ట్రంలో గుర్తింపు నిచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారు.జిల్లా మినరల్ ఫండ్ ద్వారా.. ఆధునీకరించిన జిల్లా కలెక్టరేట్ నూతన భవనాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. వీటితో పాటు అగ్నిమాపక ఉపకరణాల (రెస్యూ పరికరాలు)ప్రారంభం, దివ్యంగులకు రెట్రో ఫి÷-టటెడ్ మోటరైజ్డ్ స్కూటర్ల పంపిణీ జరిగింది.ముందుగా నైపుణ్యతకు, నాణ్యతకు నిలువెత్తు నిదర్శనంగా అత్యంత ఆకర్షణీయంగా ఆధునీకరించిన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలనా విభాగాలు, కంట్రోల్ రూమ్ నిర్వహణ విధుల గురించి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ముఖ్యమంత్రికి వివరించారు.కాగా.. రూ. 6 కోట్ల డిఎంఎఫ్ నిధులతో పంచాయత్ రాజ్ శాఖ ద్వారా కలెక్టరేట్ భవన ఆధునీకరణ చేపట్టడం జరిగింది. కొత్తగా ఆధునీకరించిన భవనంలో.. అన్ని విభాగాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. అభివృద్ధికి తర్కాణంగా.. పార్కింగ్ సౌకర్యాల ఏర్పాటుతో పాటు మెకానికల్, ప్లంబింగ్, ల్యాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్ వంటి సాధారణ సేవలను పునరుద్ధరించడం జరిగింది. కాగా 1800వ సంవత్సరంలో స్థాపించబడిన జాఖీ జిల్లా.. సుస్థిరమయిన జిల్లా పరిపాలనా కేంద్రాన్ని కలిగి ఉంది. ఇక్కడ పరిపాలనా పరమైన, ఉద్యోగుల పునశ్చరణ శిక్ష కోసం సమగ్రమైన జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఉంది. సభా భవన్, స్పందన హాల్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ వంటి వేదికలలో ఓరియంటేషన్లు మరియు శిక్షణలతో సహా ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ సెషన్‌లు నిర్వహించడం జరుగుతోంది. వారికి సౌకర్యవంతమైన స్వతంత్ర రవాణా మార్గాలను అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెట్రో ఫి÷-టటెడ్ మోటరైజ్డ్ స్కూటర్లను అర్హులైన వారికి పంపిణీ చేసే.కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (అ÷ూఖీ) కాంపోనెంట్ కింద జిల్లా పరిపాలన యంత్రాంగం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం జరిగింది. ఇందుకు గాను మొత్తం రూ. 5.85 కోట్లు వెచ్చించడం జరిగింది.

ఎన్నికల హామీలను అమలు చేస్తాం

ఖమ్మం,డిసెంబర్23 పాలేరు నియోజక వర్గంలో కళ్యాణలక్ష్మి/ శాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులు, విద్యుత్ ప్రమా దంలో మృతిచెందిన వారి సంబంధికులకు ఎక్స్ గ్రేషియా చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంది రమ్మ రాజ్యం వచ్చిందని, ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని తెలిపారు. అనేకమంది ఇండ్లు అడుగుతున్నారని, ధరణితో ఇబ్బందులు పడుతున్నారని, ఇండ్ల మంత్రిగా, రెవిన్యూ మంత్రిగా అందరికి న్యాయం చేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీలు తీసుకొని వెళ్లారని ఆయన అన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తప్పక నెరవేర్చుతా మని అన్నారు. అక్రమ కేసులు అన్నింటినీ పరిష్కరిస్తామన్నారు ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పామని తెలిపినట్లు, ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసినట్లు ఆయన అన్నారు. రెండు మూడు రోజుల్లో తీపి వార్త వింటారని, హామీల్లో కొన్ని అమలుచేయనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల 734 కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆయన అన్నారు. ఇరవై నాలుగు గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పిన గత ప్రభుత్వం 81 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ఒప్పచెప్పినట్లు మంత్రి అన్నారు. ఎన్ని

అప్పులు ఉన్న, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. గతంలో ఆగి పోయిన పనులకు సంబంధించి, అధికారులకు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్క అధికారికి డబ్బులు తీసుకుని పోస్టింగ్ లు ఇవ్వమని, ప్రజల నుంచి అధికారులు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలని, మంచి పరిపాలన అందిం చాలని మంత్రి అన్నారు. ప్రజలు కోరుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంత్రి కేక్ కట్ చేశారు. ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేశిష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది,

విద్యుత్ శాఖ ఎడిఇ కొక్యా నాయక్, పాలేరు నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిపి లు, జెడ్పిటిసిలు, సర్పంచ్ లు, ప్రజాప్రతిని ధులు,అధికారులుతదితరులు పాల్గొన్నారు.

కొత్త పార్టీ ప్రకటించిన జెడి లక్ష్మీనారాయణ

విశాఖపట్టణం,డిసెంబర్23 సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కొత్త రాజకీయ పార్టీ పేరును ప్రకటించారు. జై భారత్ నేషనల్ పార్టీ అంటూ ఆర్భాటంగా జనంలోకి వచ్చారు. ఐపీఎస్ అధికారిగా మంచి పేరు సంపాదించుకున్న వీవీ లక్ష్మీనారాయణ, ప్రజలకు ఇంకా ఏదో చేయాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో విశాఖపట్నం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కొంతకాలం జనసేన పార్టీలో చేసినా... ఎక్కువకాలం ఉండలేకపోయారు. చట్టసభల్లో అడుగు పెట్టాలన్న లక్ష్యంతో నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలకు దగ్గరయ్యేందుకు వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఏ పార్టీలో చేరకుండా సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. సొంత పార్టీతో అయినా అనుకున్న కలను నేరవేర్చుకుంటారా.చట్టసభలో అడుగు పెడతారా అన్నది ఆసక్తికరంగా మారింది. కొత్త పార్టీ పెట్టినంత మాత్రాన జనం ఆదరిస్తారా ఎన్నికల్లో ఓటు వేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. దేశంలో అయినా, తెలుగు రాష్ట్రాల్లో అయినా, బ్యూరోక్రాట్లు రాజకీయాల్లోకి రావడం, సొంత పార్టీలు పెట్టడం కొత్తేమీ కాదు. సమర్థవంతమైన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న జయప్రకాశ్ నారాయణ సొంతంగా...లోక్ సత్తా అనే ఎన్జీవో సంస్థను స్థాపించారు. ఆ తర్వాత దాన్ని రాజకీయ పార్టీగా మార్చారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి అసెంబ్లీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత ఎన్నికల్లో పోటీ చేసినా...ప్రజలు పట్టించుకోలేదు. తాజాగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ డీజీ ఉద్యోగానికి రాజీనామా చేసి...బీఎస్పీలో చేరారు. సిర్పూర్ అసెంబ్లీ నుంచి పోటీ చేసినా... ఓటమే పలకరించింది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎంతో మంది బ్యూరోక్రాట్లు పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రులుగానూ పని చేస్తున్నారు. హర్దీప్ సింగ్ పురి, వీరేంద్ర సింగ్, అశ్వినీ వైష్ణవ్ వంటి వారు బీజేపీ పాలనలో పాలు పంచుకున్నారు. ఐఆర్ఎస్ అధికారిగా ఉన్న కేజీవ్రాల్ పార్టీని స్థాపించి...అధికారంలోకి వచ్చారు. పంజాబ్ లోనూ పార్టీని అధికారంలోకి తెచ్చారు. జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించిన వీవీ లక్ష్మీనారాయణ...వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తీరాలన్న కసితో ఉన్నారు. విశాఖ పార్లమెంట్ స్థానం నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. తెలుగుదేశం, వైసీపీల్లో చేరితే విమర్శలు వచ్చే అవకాశం ఉండటంతో...సొంత జెండా, అజెండాను చేసుకున్నారు. అయితే ఇప్పుడు పార్టీని నడిపించడమే అసలైన సవాల్. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ మాదిరి సక్సెస్ అవుతారా ? లేదంటే మెగాస్టార్ చిరంజీవిలాగా మధ్యలోనే చాపచుట్టేస్తారా అన్న ప్రశ్నలు జనం నుంచి వస్తున్నాయి. జనంలో మెగాస్టార్ గా పేరు సంపాదించుకున్న చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ఎక్కువ కాలం నడిపించలేక...కాంగ్రెస్ లో కలిపేశారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి...గత ఎన్నికల్లో పోటీ చేసిన గెలవలేకపోయారు. రాజకీయ పార్టీని స్థాపించడం సులభమైనా... దాన్ని నడిపించాలంటే సరైన నాయకత్వం ఉండాలి. ప్రత్యర్థులను ఢీ కొట్టేలా నాయకులను తయారు చేసుకోవాలి. నేతలను సమన్వయం చేసుకోవడం, పార్టీని నడిపించడమంటే మాములు విషయం కాదు. మహమహా నేతలే రాజకీయ పార్టీలను స్థాపించి...నడిపించలేక మరో పార్టీలో విలీనం చేసేశారు. పార్టీ అంటే నేతలు మధ్య విభేదాలు ఉంటాయి ? టికెట్ల గొడవలుంటాయా ? సామాజిక సమీకరణలు, ప్రతి పక్ష పార్టీల వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచించాలి. బలమైన నేతలను ఎన్నికల్లో నిలబెట్టాలి.

పివికి భారతరత్న ఇచ్చి గౌరవించాలి

(మొదటి పేజీ (తరువాయి)

వారికి, భారతదేశానికి వన్నె తెచ్చిన నేత పీవీ నర్సింహా రావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో కలిసి అప్పుల్లో కూరుకుపోయిన దేశాన్ని గాడిన పెట్టి తన వంతు సేవ దేశానికి అందించారు. పీవీ ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలి. ఢిల్లీలో పీవీ ఘాట్ నిర్మించాలి. పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి.

కాంగ్రెస్ చేసిన అన్యాయం ఏదైతే ఉందో దాన్ని సరిదిద్దాలి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏదైతే డిమాండ్ చేశామో.. ఇప్పుడు కూడా అదే అడుగుతున్నాం. పీవీ నర్సింహ రావుకి సముచిత స్థానం కల్పించాలి. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహా రావు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనుడు పివి

(మొదటి పేజీ (తరువాయి)

నాయకుడిని ప్రధానిని చేసింది కాంగ్రెస్ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం నాడు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.. తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యి పి.వి నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీవీ నరసింహారావు భారత దేశ ప్రధానిగా, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారని అలాంటి పీవీ తెలంగాణలో పుట్టడం గర్వంగా భావిస్తున్నానన్నారు. చిన్న నాటి నుంచే పీవీకి దేశం అంటే చాలా ప్రేమ అని అదే విధంగా ఆయనకు అనేక భాషలపై మంచి పట్టుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్న మహానుభావుడు పీవీ నరసింహారావు అని అన్నారు. పీవీ నరసింహారావు ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారు అని తెలిపారు. పీవీ పాలనా దక్షత ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందని,ఆయన పాలనా అనుభవం అందరికీ స్ఫూర్తిదాయకమని, దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పీవీ కీలక భూమిక పోషించారన్నారు. అదే విధంగా పీవీ పాలనా దక్షత అనితర సాధ్యం అని ఆయన చెప్పారు. పీవీ ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు భవిష్యత్ తరాలు నడుం బిగించడమే, మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సైబరాబాద్ పరిధిలో పెరిగిన నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా నమోదవుతున్నాయని, బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కమిషనరేట్ సిబ్బంది 2 నెలలు సమర్థంగా పని చేశారని అన్నారు. సైబరాబాద్ పరిధిలో ఈ ఏడాదిలో 29156 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యినట్లు తెలిపారు. ఈ ఏడాది 3432 మందికి శిక్షలు ఖరారు అయినట్లు చెప్పారు. అలాగే 5342 సైబర్ క్రైమ్ కేసులు నమోదు అవగా.. సైబర్ క్రైమ్ ద్వారా రూ.232 కోట్లు మాయం అయినట్లు వెల్లడించారు. దీంట్లో రూ.46 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 277 డ్రగ్స్ కేసులు నమోదు అవగా.. 567 మంది అరెస్ట్ అయ్యారన్నారు. డ్రగ్స్ కేసుల్లో ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు

అయ్యిందన్నారు. 6676 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. డ్రగ్స్ కేసుల్లో రూ.27 కోట్లు విలువ చేసే మత్తుపదార్థులు స్వాధీనం చేసుకున్నామన్నారు. 52124 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయని.. ట్రాఫిక్ ఉల్లంఘనల ద్వారా రూ.104 కోట్ల రూపాయల చలాన్‌లు విధించినట్లు చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన 24318 మంది డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేశామన్నారు. షి టీమ్స్ ద్వారా 2587 మంది అరెస్ట్ అయ్యారని.. 52 మందిపై పీడీ యాక్ట్ నమోదు అయినట్లు చెప్పారు. ఎమ్మెల్యే కొనుగోలు కేసు ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉందన్నారు. శ్రీనివాస్ గౌడ్‌పై హత్యాయత్నం కేసులో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. సిఫార్సు లేఖలపై పోస్టింగ్‌లు ఉండబోవన్నారు. ప్రతి అధికారిపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. కేపీ చౌదరి డ్రగ్స్‌లో విచారణ కొనసాగుతుందని తెలిపారు. కేపీ చౌదరి కన్ఫెస్ చేసిన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేస్తామని తెలిపారు. లిస్ట్‌లో ఉన్న అందరినీ విచారణకు పిలుస్తున్నామన్నారు. వారు డ్రగ్స్‌తో ఉన్నపుడు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ఎవరిని వదిలిపెట్టమని.. సినిమా వాళ్ళను వదిలి పెడుతున్నామనేది కేవలం ఆరోపణ మాత్రమే అని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి స్పష్టం చేశారు.ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించిన కేసులో విచారణ కొనసాగుతోందని సైబరాబాద్ మహంతి తెలిపారు. త్వరలోనే ఈ కేసుపై అన్ని వివరాలు అందిస్తామని వెల్లడించారు.

వచ్చే ఎన్నికల్లో 50 శాతం ఓట్లు రావాలి: మోదీ

ఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికలు మరికొన్ని నెలల్లో సమీపించనున్నాయి. ఇప్పటి నుంచే ఎ?న్నికల వాతావరణం పార్టీ అంతర్గత సమావేశాల్లో కనిపిస్తోంది. ఇటీవల జరిగి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. పార్లమెం?ట్ ఎన్నికల్లో మూడోసారి గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు రచిస్తోంది.తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్న 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం ఓట్లు సంపాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ.. బీజేపీ జాతీయ నాయకులతో భేటీ అయ్యారు. 2024 పార్లమెంట్ ఎన్నికలను ఒక 'మిషన్'గా భావిస్తూ.. బృందంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు.'మనం 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 303 సీట్లు గెలిచాము, 2024లో అంతకు మించి ఎంపీ సీట్లతో బీజేపీ గెలుపొందాలి.

బాల అకాడమీ పాఠశాల నందు ఘనంగా జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23. జనవాహిణి న్యూస్. స్థానిక నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారము జరుపుకోవడం జరిగినది. ఈరోజు చిన్నారులు క్రిస్మస్ వేడుకలలో భాగంగా శాంటా క్లాస్,ఏంజిల్స్,తూర్పు దేశపు జ్ఞానులు, లాగా మేరీ, జోసెఫ్ గొర్రెల కాపరుల వేషధారణలో వచ్చారు ఉపాధ్యాయుల ద్వారా క్రిస్మస్ పండుగలోని ముఖ్య ఉద్దేశంలో తెలుసుకున్నారు క్రిస్మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ అని ఏసుక్రీస్తు పుట్టిన రోజులు ఈ రోజు జరుపుకుంటారు యేసు క్రైస్తవ మత మూలపురుషుడు ఈయన సాధారణంగా ఏసుక్రీస్తు గా కూడా వ్యవహరించబడతాడు ఇందులో క్రీస్తు అన్న పదం గ్రీకు భాషలో "క్రీస్తోస్"అంటే "అభిషక్తుడు అనే అర్థం వచ్చే పదము నుండి పుట్టింది. పాపం చేసిన వాడికి శిక్ష విధించడం కాదు పాపమే మరణించాలి అలా జరిగితే పాపం లేని మనిషి పాప రహితుడై యేసు క్రీస్తులా మారతాడని దేవుని నమ్మకం. అందుకే నశించిన దాన్ని వెతికి రక్షించే నిమిత్తం ఆయన తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపాడని విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవి లత మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలసింది ముగ్గురు జ్ఞానులు ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్లి బాల యేసును దర్శించి కామానంద భరితులయ్యారు ఆ గుర్తుగా వారు బాలయ్య సుకుముడు కానుకలను సమర్పించారు అవి బంగారం గోలము పరిమళ సాంబ్రాణి వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది అందరూ ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండటం ద్వేషాన్ని విడనాడటం క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యమని తెలిపారు క్రైస్తవ మతస్తులందరికీ మిత్రులకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పెద్దపల్లి

రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ 134వ, సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించకొని శని వారము జీ ఎం కార్యాలయము లో ఏర్పాటు చేసిన కార్యక్రమము లో సింగరేణి పతాకాన్ని ఎపిఏ జీ ఎం శ్రీ కే. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. తదనంతరం రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్జి3 జీ ఎం శ్రీ ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని సింగరేణి పతాకావిష్కరణ గావించారు. అనంతరం అర్జీ -3 %ఉ% ఏ పీ ఏ ఏరియాల వివిధ గనుల, విభాగాల వారిచే ఏర్పాటు చేసినటు వంటి స్టాల్స్ ను ప్రారంభించి, తిలకించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమము లో ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్టింగ్, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేయడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా జీ ఎం లు మాట్లాడుతూ 134 సంవత్సరాలలో సింగరేణి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు విజయవంతంగా 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించే దిశగా సాగుతుంది. కష్టాలలో ఉన్నప్పుడు సింగరేణీయులంతా టీమ్ వర్క్ తో పని చేసి సంస్థను కాపాడుకున్నారు. ఈ రోజు బొగ్గు మాత్రమే కాక థర్మల్ మరియు సౌర విద్యుత్ ఉత్పత్తిలో కూడా విజయం సాధించింది. తన బాగుతో పాటు ఉద్యోగుల మరియు పరిసర గ్రామ ప్రజల అభివృద్ధిలో సింగరేణి ముందు నిలిచి మారుమూల ప్రాంతాలను నేడు మేటి పట్టణాలుగా తీర్చిదిద్దింది. అందువలన ప్రజలు సింగరేణిని స్వాగతించి సహకరించవలసి ఉంది అని అన్నారు. అందరకీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకర రావు, ఏ పీ ఏ జీ ఎం సతీమణి కే.విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్లు పీ. ఎలిషా, సీతారామం, ఎస్ వో టు జీ ఎం జీ. రఘుపతి,ఫైనాన్స్ ఏ జీ ఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధకృష్ణ, కే.నాగేశ్వర్ రావు, కే.రాజేందర్ , పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు, సేవా సభ్యులు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ కి గురై మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

బండిఆత్మకూర్. డిసెంబర్ 23. జనవాహిణి న్యూస్.బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికీ చెందిన దూదేకుల మొహమ్మద్ రఫీ అనే యువకుడు గత సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై మరణించడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారికి విషయం తెలుపగా ఎమ్మెల్యే వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందేలా చేస్తాను అని మాటివ్వడం జరిగింది. అదే ప్రకారం ఈరోజు వారి కుటుంబ సభ్యులను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారి గృహానికి పిలిపించి ఈరోజు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారి చేతుల మీదుగా ఏపీఎస్పీడీసీఎల్ ద్వారా భాదిత కుటుంబానికి 5,00,000/- (5 లక్షల రూపాయల) చెక్ ను అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు జెసియస్ మండల ఇంఛార్జి ముడిమెల పుల్లారెడ్డి గారు, ఏఈ.ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయునికి వెండి నాగ పడిగె వితరణ..

- ఆలయ ఈవో యం.రామకృష్ణ.

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23. జనవాహిణి న్యూస్.ప్రముఖ శైవ క్షేత్రము, వేలాది మంది భక్తుల ఆరాధ్య దైవము పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రమాణ్యశ్వరస్వామి వారికి భక్తులు నాగపడిగెను శనివారం వితరణ జేశారు. శిరువెళ్ళ మండలం, కోటపాడు గ్రామానికి చెందిన మేర్వసుబ్బారెడ్డి కుమారుడు మేర్వ దేవనాథరెడ్డి వారి కుటుంబ సభ్యులుకు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 950 గ్రాముల వెండి నాగపడిగెను దేవస్థానము ప్రదాన అర్చకులు నారాయణ స్వామి, అధికార సిబ్బందికి అంద జేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో ఆస్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదము వితరణ జేశారు. ఈ కార్యక్రమములో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో అక్రమ క్లస్టర్ విధానాన్ని ఆపివేయాలి..!

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 23. జనవాహిణి న్యూస్.శనివారం మధ్యాహ్నం నంద్యాల జిల్లా అదోక్ చైర్మన్ కే.రాముడు గారి అధ్యక్షతన ఏపిఎన్జీవో హోం నంద్యాల నందు నంద్యాల మరియు ఆళ్లగడ్డ డివిజన్ల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖలో రాష్ట్రస్థాయి అధికారులు ప్రతి సంవత్సరం ఆన్లైన్ ప్రగతి నివేదికలు మరియు గ్రామీణ రైతాంగానికి మెరుగైన పశువైద్యం అని చెబుతూ అప్ గ్రడైజేషన్, రీడిప్లాయిమెంట్, రీ ఆర్గనైజేషన్, రేషనలైజేషన్ ప్రస్తుతం క్లస్టర్ విధానం పేర్లతో ఈ శాఖలో అధికారుల పోస్టులను పెంచుకోవడం, క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 3500 మంది నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ యొక్క పోస్టులను తగ్గించడం ఒక అలవాటుగా మారిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎటువంటి విధానపరమైన ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు క్లస్టర్ విధానం పేరుతో వెటర్నరీ డిస్పెన్సరీలో పనిచేసే వెటర్నరీ అసిస్టెంట్ లను, ఏరియా పశువైద్యశాలలో పనిచేసే లైవ్ స్టాక్ అసిస్టెంట్ లను, అదేవిధంగా గ్రామీణ పశు వైద్యశాలల్లో పనిచేసే 20 నుండి 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అందరినీ కూడా ఏకపక్షంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా నియమించబడి రైతు భరోసా కేంద్రాలలో పనిచేస్తూ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జీతభత్యాలు తీసుకుంటున్న పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లతో సమానంగా క్లస్టర్ విధానంలోకి తీసుకొని వచ్చే లాగున దుర్మార్గమైన ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. రాష్ట్రస్థాయి డైరెక్టర్ గారు మరియు మా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు మా నాలుగవ ప్రమోషన్ క్యాడర్ అయినా వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కు అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయని ఆ కేడర్ కు గెజిటెడ్ హోదా ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. మరి వారే ప్రస్తుతం మా శాఖ ఫీడర్ పోస్టు అయిన వెటర్నరీ అసిస్టెంట్ కన్నా తక్కువ పోస్ట్ అయిన పశు సంవర్ధక శాఖ సహాయకుల తో సమానంగా క్లస్టర్ పేరుతో ప్రతిపాదనలు తయారు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్య. అదే విధంగా జిల్లా అదోక్ చైర్మన్ కె.రాముడు గారు మాట్లాడుతూ క్లస్టర్ విధానం పేరుతో మా కేడర్లను నాశనం చేయాలనే ఆలోచన ను అధికారులు విరమించుకోకపోతే రాష్ట్ర ఏపీఎన్జీవోస్ నాయకత్వం సహకారంతో ఎటువంటి ఉద్యమానికైనా మేము సిద్ధంగా ఉన్నామని మాకు మా కేడర్లకు జరుగుతున్న అన్యాయాన్ని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని అవసరమైతే న్యాయ పోరాటానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి ఎల్ చంద్ర యాదవ్ గారు మాట్లాడుతూ పశు

సంవర్ధక శాఖలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా సంచాలకుల వారు ఉండటం వలన ఆయన కూడా పశు వైద్యునిగా చేస్తూ డైరెక్టర్ గా ఉండటం వలన వారు అధికారులకు అనుకూలంగా ఉంటూ మా యొక్క క్యాడర్లను నిర్వీర్యం చేసే విధంగా ముందుకు వెళ్తున్నారు. కనుక ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి వేల కోట్ల బడ్జెట్ ఉన్న మా పశు సంవర్ధక శాఖకు డైరెక్టర్ గా ఐఏఎస్ అధికారిని నియమించాలని అ
ప్పుడు మాత్రమే ఈ శాఖలోని అన్ని స్థాయిల్లోని ఉద్యోగులకు సమన్యాయం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జేవిఓ %ఉ% విఎల్ఓ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ కె.రమనయ్య మరియు అసోసియేషన్ సభ్యులు కె. సునీల్ కుమార్ గారు, జె.సులోచన, విశ్రాంతమ్మ, బి.జయరామ్ నాయక్, సుధాకర్ రావు, నూర్ అహమ్మద్, ముక్తియర్,రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు

పేద ప్రజలకు బెడ్ సీట్ల పంపిణీ

పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)) కల్వచర్ల గ్రామంలో లిగౌరవ సర్పంచ్ గంట పద్మ. సహకారంతో లిలిప్రతిభ హోమ్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ వారులిపాల ప్రవీణ్, లేవి ఆధ్వర్యంలో చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు లిలిమాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బెడ్ సీట్లను అందజేయడం జరిగింది.. అనంతరం వారు మాటా డుతూ చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేదలకు బెడ్ షీట్లు ఇచ్చినందుకు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి ఎల్లవేళల మా సహకారం ఉంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల కనకయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,బొడ్డు వినయ్,మేకలమారుతి,ఆరేపల్లిఅభిలాష్, సాయిరాజ్, ప్రవీణ్,తోట్లా సాగర్,గిరవేణి రాములు పాల్గొన్నారు

మన్యంలో పెరగిన చలి

అరకులోయలో మంచు దుప్పటి జిల్లాల్లో పడిపోయిన ఉష్ణోగ్రతలు

విశాఖపట్టణం,డిసెంబర్23 విశాఖ మన్యంలో చలి తీవ్రత తగ్గడంలేదు. చలికితోడు మంచు దట్టంగా కమ్ముకుంటున్నది. ఉదయం తొమ్మిదిన్నర గంటల వరకు పాడేరు, చింతపల్లి, అరకులోయల్లో మంచు దట్టంగా అలముకుంది. అలాగే ఏజెన్సీలోని జి.మాడుగుల, ముంచంగిపుట్టు, పాడేరు, హుకుంపేట ప్రాంతాల్లో వారం రోజులుగా సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదవుతున్నది. చింతపల్లిలో 7.2డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జనవరి మొదటి వారం వరకు ఏజెన్సీ వ్యాప్తగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవు తాయని అధికారులు తెలిపారు. అరకులోయలో మంచు అందాలు పర్యాటకులను కనువిందు జేస్తున్నాయి. అరకు నుంచి విశాఖపట్నం వెళ్లే దారిలో కొత్తభల్లుగుడ లోయంతా మంచుతో నిండుకొని పాల సమద్రాన్ని తలపిస్తున్నది. సందర్శకులతో మ్యూజియం,

పద్మాపురం గార్డెన్, చాపరాయి కిటకిటలాడింది. దీంతో సందర్శకులు మంచు అందాలను ఆస్వాదిస్తున్నారు. మరోవైపు కోనసీమతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లో గ్రామాల్లో చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణుకుతున్నారు. దీనికితోడు పొగమంచు ఉండడంతో తెల్లవారు జామునే ఇళ్ల నుంచి రావాలంటే సంకోచిస్తున్నారు. వారం రోజులుగా పగలు కూడా చలిగాలులు వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రతతో గ్రామీణ వాసులు గజగజ వణికిపోతు న్నారు.

మంచు సైతం కమ్మేస్తోంది. చలికి భయపడి సాయం త్రం 5 నుంచి ఉదయం 8 గంటల వరకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు వెనుకాడుతున్నారు. గ్రామాల్లో ఉదయం, రాత్రుళ్లు చలిమంటలు కన్పిస్తున్నాయి. పెరిగిన చలితో ఉన్ని దుస్తులు, స్వెటర్ల దుకాణాల వద్ద కొనుగోలు దారులతో రద్దీ కన్పిస్తోంది.

కొత్త వేరియంట్‌తో కర్నాటక అప్రమత్తం

బెంగళూరు,డిసెంబర్23(కేరళలో కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తితో పక్క రాష్ట్రాల్లో ఆందోళన మొదలయ్యింది. ముఖ్యంగా కర్నాటక అప్రమత్తం అయ్యింది. దేశవ్యాప్తంగా కొవిడ్ కొత్త వేరియంట్ ఇతర రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉన్నా కర్నాటక రాష్ట్రంలో ముప్పు పొంచి ఉందనే భయం వెంటాడుతోంది. పొరుగు రాష్ట్రం కేరళలోనే ఎక్కువ మందికి వైరస్ ప్రబలు తుండటమే ఆందోళనకు కారణమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ముప్పును ముందస్తుగానే గుర్తించి ప్రత్యేక నిబంధనలు, సౌలభ్యాలను సిద్ధం చేసుకుంటోంది. దక్షిణాదిన చారిత్రాత్మక ఆధ్యాత్మిక కేంద్రాలు, రిసార్టులు కలిగిన రాష్ట్రం కావడంతో పాటు క్రిస్మస్ నుంచి జనవరి ప్రారంభం దాకా గడిపేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు లక్షలాది మంది సిద్ధమయ్యారు. వీరికి తోడు కేరళ నుంచి నిత్యం వేలాది మంది భక్తులు రాష్ట్రానికి వస్తున్నారు. క్రిస్మస్, కొత్త సంవత్సర వేడుకలు వారాంతంలో వచ్చిన మేరకు ప్రత్యేకించి బెంగళూరులో నివసించే లక్షలాది మంది సొంతూళ్లకు వెళ్లి వాపసు వచ్చే వారి ద్వారా వైరస్ తీవ్రం కావచ్చునని అంచనా వేస్తున్నారు. కేరళ నుంచి వచ్చే ప్రధాన రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సాధారణ పరీక్షలు ప్రారంభించారు. వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండూరావు నేతృత్వంలో కొవిడ్ పర్యవేక్షణకు కేబినెట్ సబ్‌కమిటీని నియమించారు. ఇందులో వైద్యవిద్యాశాఖ మంత్రి శరణప్రకాష్ పాటిల్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మహదేవప్ప, ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ ఉన్నారు. వీరు డాక్టర్ రవి నేతృత్వంలోని కొవిడ్ టె క్నికల్ కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షిస్తారు. ప రిస్థితిని బట్టి ఆంక్షలు, సౌలభ్యాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు. కొత్త సంవత్సర వేడుకలు బెంగళూరులో జరుపుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివస్తారు. ఎంజీరోడ్, బ్రిగేడ్, చర్చిస్ట్రీట్‌లో లక్షలాదిమంది పాల్గొని వేడుకలు జరుపుకునే సంప్రదాయం ఉంది. ఇలా పెద్దసంఖ్యలో ప్రజలు గుమికూడితే వైరస్ ప్రబలే అవకాశాలు ఉంటాయనే భయం వైద్యశాఖకు వెంటాడు తోంది. మరో వారంలో వేడుకలు ఉండడంతో ఇప్పుడు రద్దు చేసే పరిస్థితి లేనందున ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయంగా ఏం చేయాలనే ఆలోచనలో ఉంది. ఇదే పరిస్థితి కోరమంగళ, ఇందిరానగర్, ఎయిర్‌పోర్టు ప్రాంతాల్లోనూ వేడుకలకు జోరుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరోవైపు గోవా రాష్ట్రంలో కొత్త సంవత్సర సందడి ప్రారంభమైంది. ఇప్పటికే దేశవిదేశీయులు లక్షలాది మంది గోవాకు చేరుకున్నారు. గోవాకు రాష్ట్రంలోని ఉత్తరకన్నడ, బెళగావి జిల్లాలు అనుబంధంగా ఉన్నాయి. గోవా నుంచి వెనుతిరిగి వచ్చేవారు రోడ్డు, రైలు మా ర్గాలు కూడా ఇవే కావడంతో అక్కడి నుంచి వచ్చేవారిపై నిఘా పెట్టాలని

వైద్యఆరోగ్యశాఖ భావిస్తోంది. ఇక నిత్యం వేలాది మంది భక్తులు కేరళ నుంచి వస్తున్నందున సరిహద్దుల్లో పరిశీలిస్తున్నారు. చామరాజనగర్ జిల్లాలో తనిఖీలు చేస్తున్నారు. రాష్ట్రంలో చిక్కమగళూరు, కొడుగు, శివమొగ్గ, మండ్య, చామరాజనగర్ జిల్లాలో వందలాది రిసార్టులు ఉన్నాయి. ఇక్కడ వారంతం, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు వేలాది మంది వస్తున్నారు. తొలి విడత కొవిడ్ తరహాలోనే మరోసారి రాజీవ్‌గాంధీ చెస్ట్ ఆసుపత్రిలో అత్యవసరంగా 200 పడకలను సిద్ధం చేశారు. నగర పరిధికే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కొవిడ్ బాధితులను తీసుకువస్తే ఇక్కడే చేర్చదలచారు. ప్రత్యేకంగా డాక్టర్లు, నర్సులను నియమించారు.

క్రిస్మస్‌కు ముస్తాబైన మెదక్ చర్చి

- విద్యుద్దీపాలతో ధగధగలు

మెదక్,డిసెంబర్23 ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన, అత్యుత్తమ కట్టడాల్లో ఒక్కటైన మెదక్ సీఎస్ఐ చర్చి క్రిస్మస్ శోభను సంతరించుకున్నది. విదద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు చర్చిలో ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్ వేడుకలను కనుల విందుగా జరిపేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేసారు. చర్చిని విద్యుత్‌దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేసారు. 25న జరిగే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. క్రిస్మస్ వేడుకలకు మెదక్ నుంచే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల నుంచి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు, పర్యాటకులు తరలివస్తుంటారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఇక చర్చి ప్రాంగణంలో వివిధ రకాల గృహ అలంకరణ, ఆటబొమ్మల దుకాణాలు వెలిశాయి. రంగుల రాట్నం, మినీ ఈత కొలనులు, జంపింగ్ గేమ్స్, మినీసర్కస్, మినీరైల్, పిల్లలు ఆడుకునే ఆట బొమ్మలను ఏర్పాటు చేశారు. శనివారం నుంచే ప్రార్థనలు మొదలయ్యాయి. వేలాదిగా క్రిష్టియన్లు తరలి వస్తున్నారు.

హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో క్రిస్టమస్ వేడుకలు

మంత్రి పొన్నం ప్రభాకర్

(జనవాహిణి చిట్యాల భానుబాబు)

హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు.

హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో క్రిస్టమస్ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పేద క్రైస్తవులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ప్రజలకు నాయకుడిని కాదు ఒక సేవకుడిగా పనిచేస్తా. ఇప్పుడే పాస్టర్స్ మాట్లాడినప్పుడు చెప్తారు వారికి సంబంధించిన కొన్ని కొన్ని అంశాలు అభివృద్ధి గతంలో జరిగిందానికి ఇంకా మరింతగా ఎక్కువ చేయాలని ఆలోచన ఎరికైనా ఉంటది. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. తప్పకుండా అన్ని మతాలను మా ప్రభుత్వం తప్పకుండా గౌరవిస్తూంది ప్రజాస్వామ్య ప్రజాపాలన ఇనుప కంచెలను ప్రగతి భవనంలో తొలగించి ప్రజలకు వేదికగా మార్చడం అటువంటి పాలన అంశం గ్రామాల దాక రాభోతుంది.హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదిస్తే మీ సేవకునిగా బాధ్యతను తీసుకొని మంత్రిగా ప్రమాణ స్వీకారం చెసి ఇవాళ 23 తారీకు 16 రోజులైంది. హుస్నాబాద్ లో మోడల్ స్కూల్లో సమస్యకు వెంటనే స్పందించా, ప్రియాంక గాంధీ మెడికల్ కళశాల ఏర్పాటు మరియు ఆర్టిఏ కార్యాలయంలో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ అందించే విదంగా ట్రాక్ ఇతరత్రా అవసరాల కోసం భవనానికి స్థలాలను అన్వేషణ బాధ్యతను వెంటనే, ఆర్డిఓ, కలెక్టర్ కు అందించాము. ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పేరు మీదుగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యాన్ని అందించాం.

గౌరవెల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ సమస్య తప్పకుండా పరిష్కారిస్తా.

ప్రజల అభిప్రాయం ప్రకారం అనేక అంశాల్లో బాధ్యత ఉంది కష్టపడి పని చేసే విధానంతో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూనే నియోజకవర్గాన్నికి సేవకుడిలా పనిచేస్తా.

క్రైస్తవులకు సంబందించి సమస్యలు, ఇబ్బందులు, హక్కులు విషయాలలో ఎవరికి ఎలాంటి భంగం కలగకుండా ఒక ప్రతినిధిగా ప్రశంస పోందే విధంగా పాలన కొనసాగిస్తా. క్రైస్తవులకు కమ్యునిటీ హాల్ కు సంబందించి స్థల సేకరణ చెయ్యాలని ఆర్డిఓకి సూచించారు. మా ప్రతినిధులు నియోజకవర్గంలో ఎల్లప్పుడూ అందుబాటులో నే ఉంటారు.

ఏసుప్రబు–ఎసుక్రిస్తు ఆశీర్వాదంతో మనం ఓకరికి సాయం చేస్తే మనకు ఆ దేవుని అనుగ్రహం ఎప్పటికీ ఉంటుంది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా జరుపుతున్నాం. ఈసమావేశంలో క్రైస్తవ మతాది పెద్దలు, ఆర్డీఓ బెన్ షాలం, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిధులు , అదికారులు తదితరులు పాల్గొన్నారు.

'మోదీపై పోటీ చేయండి'

దీదీకి భాజపా సవాల్

కోల్‌కతా: సార్వత్రిక ఎన్నికల్లో వారణాసి నియోజకవర్గం నుంచి ప్రధాని మోదీ పై పోటీ చేయాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కి భాజపా నేత ఒకరు సవాల్ విసిరారు."మమతా బెనర్జీ వారణాసి నుంచి ఎందుకు పోటీ చేయరు..? కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి బదులు.. ఆమె బరిలో నిల్చోవాలి. మీరు ప్రధాని కావాలని అనుకుంటున్నారు కదా..! అందుకే ప్రధానిపై పోటీ చేయాలి' అని భాజపా ఎమ్మెల్యే, మహిళా మోర్చా నాయకురాలు అగ్నిమిత్రా పాల్ వ్యాఖ్యలు చేశారు. వారణాసి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేయాలని దీదీ ప్రతిపాదించినట్లు వచ్చిన వార్తలపై భాజపా నాయకురాలు స్పందిస్తూ మమతకు సవాల్ విసిరారు.కొద్దిరోజుల క్రితం విపక్షాల 'ఇండియా' కూటమి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీ (%ూవీ వీశీఅ%)పై ప్రియాంక గాంధీని నిలబెట్టాలని దీదీ ప్రతిపాదించారని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీనిపై కాంగ్రెస్ నేతల నుంచి స్పందన రాలేదు. వాస్తవానికి 2019 ఎన్నికల సమయంలోనే వారణాసి నుంచి ప్రియాంక గాంధీని నిలబెడతారనే ప్రచారం జరిగింది. కానీ, ఆ స్థానంలో కాంగ్రెస్.. అజయ్ రాయ్‌ని పోటీకి దించింది. అయితే, ఇటీవల పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ చురుగ్గా పాల్గొనడంతో మరోసారి ఆమె అభ్యర్థిత్వంపై చర్చ మొదలైంది. ఆ మధ్య దీనిపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ (%ఖుఅయిఎ ఖుబ్%) మాట్లాడుతూ.. ''ఆమె వారణాసి నుంచి పోటీ చేస్తే తప్పకుండా గెలుస్తారు' అని పేర్కొన్నారు.

క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్నమంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ టౌన్ రిపోర్టర్ (తిప్పారపు రాజేందర్) హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవాణాశాఖ మరియు బిసి సంక్షేమ శాక మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందని ఇక నుండి ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి రాష్ట్రంలోనైనా గ్రామాల్లో అయిన అధికారులు సిద్ధంగా ఉన్నారని ఏ సమస్య వచ్చినా మీ ప్రాంత ఎమ్మెల్యేగా హుస్నాబాద్ బిడ్డగా మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని అదేవిధంగా ఇంతకుముందు గత ప్రభుత్వాలు చేసిన అసమర్థ పాలన వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా తయారై అన్ని విధాలుగా మోసపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మేల్కొని మార్పు కోరుకున్నారని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు అధికారం ఇచ్చారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్యక్రమాలకు సరైన సమయంలో ప్రజలకు అందించాలని చూస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు అమలు చేసి చూపెట్టామని ఇకముందు మిగిలిన నాలుగు గ్యారంటీలనుకూడ అమలు చేసి ప్రజలకు న్యాయబద్ధమైన పాలన అందిస్తామని అన్నారు. క్రైస్తవ మత సోదరుల పట్ల వివక్ష చూపకుండా ఉండాలని క్రీస్తుబోధనలద్వార సమాజంలో ఒకనీతి నిజాయితీ మరియు ప్రేమాభిమానాలు కలిగేలా వారు కృషిచేస్తున్నారు కాబట్టి ఎలాంటి సమస్యలున్న నాదృష్టికి తీసుకొస్తే వారికి న్యాయంచేస్తానని

హామీ ఇచ్చారు కనీస సౌకర్యాలు కల్పించడానికి మంత్రిగా నేనెప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శు భాకాంక్షలు చెప్పి కేక్ కట్ చేశార

ం తర్వాత క్రైస్తవ సోదర సోదరిమనులకు బట్టలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆర్డిఓ బేలన్ షో, తాహసిల్దార్ రవీందర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస , అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ వివిధ శాఖలకు చెందిన అధికారులు క్రైస్తవమత పాస్టర్లు మత సోదరులు తదితరులు పాల్గొని క్రిస్మస్ పండుగ సంబరాలనుముందుగానే సంబరంగా జరుపుకున్నారు.

పండగవాతావరణం అంతా ఇప్పుడే

- ధనుర్మాసంతో లోగిళ్లు కళకళ (ఆధ్యాత్మికం)

శ్రీరంగం,డిసెంబర్23 ఇళ్లు దీపకాంతులతో వెలుగొందుతూ పండగ వాతావరణం సంతరించుకునేదీ హరివిల్లు సాక్షాత్కరించేలా లోగిళ్లు రంగురంగుల ముగ్గులతో కళకళలాడేదీ ధనుర్మాసంలోనే. ఈ మాసంలో గోదాదేవి చేపట్టిన వ్రతానికి సాక్షాత్తూ రంగనాథుడే దిగివచ్చాడని చెబుతారు. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో సుప్రభాతానికి బదులు తిరుప్పావై సంకీర్తనలు వినిపిస్తాయి. ధనుర్మాసంలో పూజలు చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు.తమిళనాడు శ్రీవిల్లిపుత్తూరు ప్రాంతంలోని తులసి వనంలో గోదాదేవి అయోనిజగా దర్శనమిచ్చింది. విష్ణుచిత్తుడనే భక్తుడు ఆమెను ప్రేమతో పెంచి పెద్దచేస్తాడు. గోదాదేవి బాల్యం నుంచీ శ్రీరంగనాథుడినే పవిత్రంగా కొలుస్తుండేది. క్రమేణా? ఆ సర్వాంతర్యామినే తన భర్తగా ఊహించుకుంటూ ఆ పరమాత్ముడిని పొందడం కోసం ఇంటిని శుభ్రం చేసి, రంగురంగుల ముగ్గులూ పూలతో వాకిలిని అందంగా అలంకరించి ధనుర్మాస వ్రతాన్ని చేపట్టింది. నెలరోజులపాటు పాశు రాలు(భక్తిగీతాలు) ఆలపిస్తూ శ్రీరంగనాథుడికి తానే సరిజోడని మురిసిపోతూ పూలమాలల్ని అల్లి ఆ దేవాధిదేవుడికి అర్పిస్తుండేది. ఓ రోజు విష్ణుచిత్తుడు? శ్రీరంగనాథుడికి అర్పించిన పూలదండల్లో ఓ వెంట్రుకని గమనిస్తాడు. స్వామికి అర్పించేముందు ఆ దండల్ని గోదా ధరిస్తోందని తెలుసుకుని, 'స్వామీ మహాపరాధం జరిగిపోయింది, మమ్మల్ని క్షమించండంటూ వేడుకుంటాడు. 'స్వామి ఆశీర్వాదం స్వీకరించడం వరకే మనకు అర్హత. అంతేగానీ మనం ధరించిన వాటిని రంగనాథునికి అర్పించడం, ఆయనను వరించాలని వ్రతం చేయడం మహాపరాధం' అంటూ గోదాదేవిని మందలిస్తాడు. అయినా పట్టువిడవకుండా వ్రతాన్ని కొనసాగిస్తూ పరమాత్మునికి పట్టపురాణిని అవుతానంటూ ప్రతినబూనింది గోదా. ఒక రోజు శ్రీరంగనాథుడే కలలోకి వచ్చి గోదాదేవితో తన కల్యాణానికి అనుమతి ఇవ్వమని కోరడంతో విష్ణుచిత్తుడు సమ్మతిస్తాడు. తరవాత గోదాదేవి రంగనాథస్వామితో ఐక్యమైపోతుంది. అందుకే కోరిన కోరికలు నెరవేరాలనీ మంచి వరుడు రావాలనీ పెళ్లికాని యువతులు ధనుర్మాసంలో పవిత్రంగా పూజలు చేస్తారని చెబుతారు. గోపికలు రేపల్లెలో కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుడిని భర్తగా పొందినట్లే? గోదాదేవి పాశు రాలతో శ్రీరంగనాథుడిని కొలిచి ఆయన్నే పెళ్లి చేసుకున్నట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఇంతటి మహిమగల కాత్యాయనీ వ్రతాన్ని పెళ్లీడుకొచ్చిన యువతులు ఇప్పటికీ నిష్ఠతో ఆచరిస్తారు.

ఆలయాల్లో వైకుంఠ సందడి

ఉత్తర ద్వార దర్శనాలకు పోటెత్తిన భక్తులు
యాదాద్రీశుడిని దర్శించుకున్న మంత్రి తుమ్మల

యాదాద్రి,డిసెంబర్23: తెలంగాణలోని పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. యాదగురిగుట్టలో ఉదయం 6.42 గంటలకు ఉత్తర రాజగోపురం చెంత నరసింహుడు మహావిష్ణువు రూపంలో దర్శనమిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కుటుంబసభ్యులతో నరసింహస్వామిని దర్శించుకున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. గరుడ వాహనంపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. భద్రాచలంలోనూ అధ్యయనోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించారు. వైకుంఠ ద్వారం గుండా దర్శనమిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వేములవాడ రాజన్న ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా హరిహరులు భక్తులకు దర్శన మిచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి పాల్గొని, స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. వైకుంఠ ఏకాదశికి జిల్లాలోని వైష్ణవాలయాలు ముస్తాబయ్యాయి. సిద్దిపేట లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని మాజీ మంత్రి హరీశ్ రావు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో హరీష్ రావుకు స్వాగతం పలికారు. దుబ్బాక పట్టణంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు జరిగాయి. ఆ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.వరంగల్ జిల్లాలోని ఆలయాలన్నీ గోవింద నామస్మరణతో మారుమోగుతున్నాయి. వరంగల్ చౌరస్తాలోని గీతా భవన్‌లో వేంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కాశిబుగ్గలోని రంగనాయక స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక వరంగల్‌లో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బట్టల బజార్‌లోని బాలానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ?

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

కంభం,ప్రకాశం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని 55 వ పోలింగ్ కేంద్రంలోని ఎస్టీ కుటుంబాలకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేసిన ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి,షేక్. అతార్ హుస్సేన్ (దాదా) ఈ కార్యక్రమంలో పదవ యూనిట్ ఇంచార్జ్ సయ్యద్.నూరుల్లా ఖాద్రీ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్. జిలాని తదితరులు పాల్గొన్నారు.

దృతరాష్ట్ర పాలనలో కళ్లకు గంతలు తప్పవు

కంభం,ప్రకాశం జిల్లా ధృతరాష్ట్ర పాలనలో కళ్లకు గంతలు తప్పవని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రభువుకు కళ్ళు లేవని, ధృతరాష్ట్రుని భార్య గాంధారి, కళ్ళకు గంతలు కట్టిన చందంగా, కళ్ళు ఉండీ కళ్ళు లేని కబోధిలా మారిన ప్రభుత్వం కోసం తాము సైతం అభినవ గాంధారిగా మారినట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు.శనివారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్ళకు గంతల కట్టి నినాదాలు చేస్తూ నిరసన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు బి.పాండు, ఎస్.ఏ.కలాం పాల్గొని ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడారు. సమస్యల పరిష్కారానికై వారం రోజులుగా ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపో వడం బాధాకరమనీ, ఉద్యోగుల న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు వారి సంపూర్ణ మద్దతును తెలిపారు.తక్షణమే హెచ్ ఆర్ పాలసీ అమలుచేసి, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

ఘనంగా పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు

డోన్ పట్టణంలో ఘనంగా పెన్షనర్స్ అసోసియేషన్ వేడుకలు నిర్వహించారు.పదవీ విరమణ చేసిన చివరి వరకు కలసి ఉండేది పెన్షనర్స్ మాత్రమేనని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ జనరల్ సెక్రెటరీ కృష్ణమాచార్యులు, జాతీయ అధ్యక్షులు రాఘవరావు, జోనల్ సెక్రెటరీ విద్యాసాగర్ అన్నారు. పట్టణంలోని స్థానిక రైల్వే కాలనీ నందు ఉన్న మర్రి రాఘవయ్య భవన్ నందు పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు బ్రాంచ్ సెక్రటరీ, జనరల్ సెక్రెటరీ, జోనల్ సెక్రటరీ రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అసోసియేషన్ లో ఉన్నవారు మరణించినట్లయితే నీ కుటుంబాలకు రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం, ఆరోగ్యం కొరకు ఉచిత మెడికల్ క్యాంపులు, న్యాయ పరంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం,
బయోడేటాను మరియు లైఫ్ సర్టిఫికెట్లను బ్యాంకులకు సమర్పించడం వంటి పనులు చేయడం హర్షి%శీ%చదగ్గ విషయం అని తెలిపారు. అనంతరం సభలో పాల్గొన్న పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువా కప్పి పూలమాలవేసి మెమొంటోను అందజేశారు. అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనపతిరావు, రామచంద్రరావు, ట్రెజరర్ తిరుపతయ్య, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం ప్రణాళిక లేని పాలనతో ఆంధ్రరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

-డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి.

డోన్ పట్టణంలో 16వ వార్డు నందు "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ,హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నేసుబ్బారెడ్డిమాట్లాడుతూ..చంద్రబాబు అంటేనే ముందుచూపు అని, భవిష్యత్ కి అనుగుణంగా ఆలోచించే విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడని,

ఈనాడు వైసిపి ప్రభుత్వం ఒక ప్రణాళిక లేని పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి సామాన్య ప్రజల పై ధరల పెరుగుదలతో బారం మోపుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. నేడు యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి లేక వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నా పరిస్థితిని మనం చూస్తున్నామని అన్నారు.టిడిపి ముందస్తు మినీ మేనిఫెస్టో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ లోని సూపర్ సిక్స్ పథకాలు ఎటువంటి నిబంధనలు లేకుండా సామాన్య ప్రజలకు అందిస్తామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, పేదోడి జీవితం మారాలన్నా తెలుగుదేశంపార్టీని అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలిఅన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున,

నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి డిష్ రఫీ, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, డోన్ పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను,
నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్ పీరా చిన్నకాంత్, శేఖర్ గౌడ్,16వార్డ్ నాయకులు షాష, యునిట్ ఇంచార్జ్ వీరాంజి,కాజా, నబి, బాషా, టైలర్ నజీర్, వెంకటేష్, మాబాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మల్లాడి శిరీష రెడ్డి

అభ్యుదయం – కూకట్ పల్లి (డిసెంబర్ 23):– కూకట్పల్లిలోని ఎటీసి హోటల్ లో ఆరోహీ షవింగ్ ఎంటడాక్టర్ శిరీష మల్లాడి ఎంటర్ప్రిజేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి డాక్టర్ మల్లాడి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బ్రదర్ షవింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మెషన్స్ ఎగ్జిబిషన్ సేల్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా టీవీ ఆర్టిస్టులు, సినీ నటులు, మోడల్స్ పాల్గొని ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోహీ సేవింగ్ ఎంటర్ప్రిజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి డాక్టర్ శిరీష మల్లాడి మాట్లాడుతూ
సాధారణ మహిళగా ఉండిపోకుండా అసాధారణ మహిళగా ఎదిగాలనే సదుద్దేశంతో మేము ఈ సంస్థను ఏర్పాటు చేసి సరసమైన ధరలతో సులభంగా వినియోగించే విధంగా షవింగ్ అండ్ ఎంబ్రాయిడింగ్ మిషన్స్ విక్రయిస్తున్నామని అన్నారు. ఇంట్లో ఉండే హౌస్ వైఫ్స్ కు, జీవితం ఇంతే అని ఇంట్లో ఉండిపోయే మహిళలకు ఈ వ్యాపారం ఒక సువర్ణ అవకాశమని అన్నారు. రెండు లక్షల లోపు ఈ మిషన్లు విక్రయిస్తున్నామని, కావున ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగిణి, ఉష, వాహిని, గాయత్రి, సుమనశ్రీ, వేణు, టివి ఆర్టిస్టులు, మూవీ, ఆర్టిస్టులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన అనంతరం ప్రశాంత్ కిశోర్ స్పందన

హైదరాబాద్: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కలవడం ఇవాళ మీడియాలో ప్రముఖంగా దర్శనమిచ్చింది.

ప్రశాంత్ కిశోర్ ఓ నివేదికను చంద్రబాబుకు సమర్పించారంటూ కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ప్రశాంత్ కిశోర్ స్పందించారు. ఇవాళ తాను చంద్రబాబునాయుడిని కలవడం వెనుక ప్రత్యేక కారణం అంటూ ఏదీ లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు సీనియర్ రాజకీయనాయకుడు అని, ఆయన కలవాలని కోరడంతో వచ్చానని వెల్లడించారు. ఆయనను మర్యాదపూర్వకంగానే కలిశానని వివరించారు.

ఘనంగా నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

-రమేష్ కుమార్,ఏజిఎం,నారాయణ విద్యాసంస్థలు

కర్నూలు: కర్నూల్ నగరంలో గాయత్రి ఎస్టేట్, దేవనగర్,నారాయణ పాఠశాలలో శనివారం స్కూల్ ప్రిన్సిపాల్ నిజెంద్ర గౌడ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలకు నారాయణ విద్యాసంస్థలు ఏజిఎం రమేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అనేది ఒక మహోత్తరమైన పండుగ,క్రీస్తు ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆదరించేవాడు అని తెలియచేశారు.ప్రజలంతా సుఖ సంతోషాలు,కీర్తి ప్రతిష్టలతో,అంగరంగ వైభవంగా చేసుకునే పండుగ ఏదైన వుందంటే క్రిస్మస్ ఒక్కటే అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దుర్గాలక్ష్మి,వైస్ ప్రిన్సిపల్స్ శిరీష,స్వాతి,
ఎఓకె ఉసేనయ్య,పిఈటి కోనేటి కిరణ్ కుమార్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, పాల్గొన్నార

నారాయణ స్కూల్ నందు సెమీ క్రిస్మస్ సెలెబ్రేషన్స్.

డోన్ ఏజీఎం రమేష్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ నాగరాజు అధ్యక్షతన సెమీ క్రిస్మస్ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బైబిల్ మిషన్ డైరెక్టర్ పాస్టర్ రెవరెండ్ బందెల రాజు పాల్గొని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసుప్రభు కు పిల్లలు అంటే చాలా ఇష్టం ఆ ప్రభువు చల్లని దీవెనలు మీకు ఉండాలని పిల్లలను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్న స్థాయికి చేరుకొని గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుంచి ఆధ్యాత్మికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థుల కు మరియు ఉపాధ్యాయుల కు పంచారు. ఈ కార్యక్రమంలో ఏవో మోహన్ గౌడ్, ఏ డి రఫీ, వైస్ ప్రిన్సిపాల్ శకుంతల, అధ్యాపకులు సుమిత్ర, బాబ్జ్, కృషవేణి, రాధమ్మ,వాణి మరియు ప్రియాంక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

12వ రోజు కొనసాగిన సమ్మె

-ప్రభుత్వానికి నిరసనగా రిలే నిరాహార దీక్ష.-ఏఐటీయూసీ.

డోన్ ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్

ఆధ్వర్యంలో 12వ రోజు ప్రభుత్వానికి నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కన్వీనర్ సుగుణమ్మ కో-కన్వీనర్ జులేఖ తెలిపారు.స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్ష ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి జి అబ్బాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించమంటే మంత్రులు తూతూ మంత్రంగా మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారని, అ వాస్తవాలతో ఎంత కాలం కాలయాపన చేస్తారో మేము చూస్తామని వారు హెచ్చరించారు. అంగన్వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా
 గుర్తించాలనిడిమాండ్ చే శారు.రిలే దీక్ష ను విరమింప చేసిన సిపిఐనాయకులు డోన్ పట్టణ కార్యదర్శి బి నారాయణ,డోన్ మండల సిపిఐ సహాయ కార్యదర్శులు హుస్సేన్ పీరా, వరదరాజులు, దీక్షను
విరమింపచేశారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎన్ కె రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి ఎస్తేరమ్మ, సెక్టార్ లీడర్స్ సుగుణ, స్వర్ణ, మంగమ్మ, సరస్వతి, జయలక్ష్మి, నీరజ, నాగేంద్రమ్మ, శ్రీదేవి, అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

కొత్త వేరియంట్ కలవరం !

కరోనా ముప్పు తొలగిపోలేదని తాజా ఘటనలతో మరోమారు రుజువు అవుతోంది. కొత్త వైరస్ వణికి స్తోంది. దీంతో మనదేశం కూడా అప్రమత్తం కాక తప్పలేదు. ప్రజలకు మళ్లీ హెచ్చరికలు చేయకా తప్పడంలేదు. కేరళలో ఇప్పటికే వైరస్ తీవ్రత మొదలయ్యింది. తమిళనాడులో కూడా కొన్ని కేసులు వచ్చాయి. హైదరాబాద్ నీలోఫర్‌లో చిన్నారికి, భూపాలపల్లి జిల్లాలో ఓ మహిళకు కరోనా ఉన్నట్లు గుర్తించారు. భారత్‌లో కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో కొత్తగా 756 కేసులు బయటపడ్డాయి. తాజా కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,420కి పెరిగింది. గత ఏడు నెలల్లో కేసుల సంఖ్య ఇంత చేరడం ఇదే తొలిసారి

. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరగడానికి కొత్త వేరియంట్ జేఎన్.1 కారణమని తెలుస్తోంది. ఇక గత 24 గంటల వ్యవధిలో మహమ్మారి కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలో ఇద్దరు కాగా, రాజస్థాన్, కర్ణాటకలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. దీంతో వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,332కి ఎగబాకింది. ఇప్పటి వరకూ దేశంలో కరోనా వైరస్ బారిన పడిన వారి సంఖ్య 4.50 కోట్లకు చేరింది. మహమ్మారి నుంచి 4,44,71,212 మంది కోలుకున్నారు. ఇక మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అదేవిధంగా రికవరీ రేటు 98.81 శాతం, మరణాలు 1.18 శాతంగా ఉన్నాయని తెలిపింది. ఇప్పటి వరకూ 220.67 కోట్ల (220,67,79,081) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది. అయితే కొత్త వేరియంట్ ప్రభావం చూపుతున్న క్రమంలో జాగ్రత్తలు అవసరమని హెచ్చరించింది. పండగలతో పాటు, చలి పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఇప్పటికే పలు రాష్ట్రాలను హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా జెఎన్-1 కొత్త వేరియంట్ లక్షణాలున్న వారిని గుర్తించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో



మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం, జాగ్రత్తలు పాటించడం మళ్లీ అలవాటు చేసుకోవాల్సిన అసవరం పెరిగింది. చలి పెరగడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా కూడా అనేక రుగ్మతలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర మార్గదర్శకాల నేపథ్యంలో మళ్లీ ఆంక్షల్లోకి వెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఆంక్షలు విధించడం మొదలు పెట్టాయి. దీంతో వరుసగా వస్తున్న క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగల సందర్భంగా ఒకేచోట వేలమంది గుమి గూడే పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరాన్ని ప్రస్తుత పరిస్థితులు సూచిస్తున్నాయి. ఈ మేరకు కేంద్రం కూడా ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ క్రమంలో ఇక పండగల వేళ మళ్లీ సందడి లేకుండా పోయే రోజులు వచ్చాయన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. అయితే మన జాగ్రత్తలో మనం ఉంటూ ముందుకు సాగడం ద్వారా కొత్త వైరస్ వ్యాప్తిని అరికట్టాల్సి ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతిపైనా దీని ప్రభావం పడనుంది. అంతకు ముందే న్యూ ఇయర్ వేడుకలపైనా ప్రభావం చూప నుంది. మొత్తంగా న్యూ ఇయర్ వేడుకల నిర్వహణలో పలు జాగ్రత్తలు పాటించాలి. అయ్యప్ప భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం హెచ్చరించింది.
రెండేళ్లక్రిం కూడా ఇలాంటి పరిస్థితే వచ్చింది. దీంతో క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలపై తీవ్ర ప్రభావం పడింది. ఆంక్షలే విధిస్తే..కరోనా మళ్లీ విజృంభిస్తే ఇది ఓ రకంగా చిన్న వ్యాపారులకు తీరని దెబ్బ కాగలదు. ఇప్పటికే కరోనా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశించింది. మరోవైపు కోవిడ్ మార్గదర్శకాలను ఎప్పటి కప్పుడు పాటించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్ర మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించడం తో వైరస్ వ్యాప్తిని గుర్తించి ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలి. కొత్త వేరియంట్ విజృంభిస్తున్నందు దున ప్రభుత్వాలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా హెచ్చరిం చాయి.

పండుగలకు పెద్ద ఎత్తున జనం గ్రామాలకు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆదేశించింది. గ్రామాలకు వెళ్లేవారు జగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని పరోక్షంగా చెప్పింది. ఈ క్రమంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఆర్టీపిఎస్ పరీక్షలకు రంగం సిద్ధం చేసాయి. ఆస్పత్రులను వైద్య సేవలకు అనుగుణంగా సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలు కోవిడ్ నిబంధనల మేరకు చర్యలకు ఉపక్రమించాయి. అయితే కొత్తగా వ్యాప్తి చెందుతున్న జెఎన్-1 డేంజర్ కాదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. కానీ కేసుల సంఖ్యలో రోజురోజుకూ మార్పులు వస్తున్నాయి. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. అయినా మనం భయపడాల్సిన అవసరం లేదని కూడా అంటున్నారు. ఇకపోతే దేశంలో ఇప్పటికే 90 శాతానికిపైగా రెండు వ్యాక్సిన్ డోసులు తీసుకున్నారు.

అందులో దాదాపు 90 శాతం మంది కొవిడ్ బారిన పడ్డారు. తద్వారా వారిలోని సహజ రోగనిరోధక శక్తి పెరిగింది. ఇలా మనదేశంలో హైబ్రిడ్ ఇమ్యూనిటీ ఉన్నందున కొత్త వేరియంట్లు పెద్దగా ప్రభావం చూపడం లేదని పేర్కొంటున్నారు. అయినా అప్రమత్తంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు. ఇకపోతే మొత్తంగా ఇప్పుడు తాజా పరిస్థితులను చూస్తుంటే ముప్పు కళ్లముందే కనిపిస్తోంది. విందులు.. వినోదాలు..ఆటపాటల్లో జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. మొత్తంగా కొవిడ్ భయం మరోసారి వచ్చేస్తోంది. దేశప్రజలకు కొవిడ్ పట్ల జాగ్రత్తలు అవసరమేనని సూచించిన వెంటనే వైద్య,ఆరోగ్యశాఖ ప్రత్యేక నిబంధనలు జారీ చేసింది. ప్రతి చోటా మాస్కులు తప్పనిసరిగా వాడటం ఉత్తమమని సూచిస్తున్నారు.

నిస్వార్థరాజకీయ నేత వాజ్‌పేయ్

భారత రాజకీయాల్లో అరుదైన నాయకుడు - సుపరిపాలనా దినోత్సవంగా వాజ్‌పాయ్ జయంతి

న్యూఢిల్లీ,డిసెంబర్23 భారత రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరుగాంచిన అనన్య సామాన్యుడు దివంగత వాజ్‌పేయి. ఆయన నిస్వార్థ రాజకీయ దురంధురుడు. 1924 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన తొలి నాయకుడు. కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన కాలంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అటల్ బిహారీ వాజపేయి ఆజన్మ బ్రహ్మచారి. భారత రాజకీయాల్లో ఆజాత శత్రువుగా, నిరాడంబరునిగా జీవించిన అరుదైన వ్యక్తి స్వర్గీయ ప్రధాని అట్‌బిహారీ వాజ్‌పేయ్. వాజ్‌పేయ్ పేరు లేకుండా భారత రాజకీయాల పరిణామ క్రమాన్ని చూడలేం. భారతదేశానికి ప్రధానిగా పనిచేసిన వారిలో అందరికన్నా దేశంలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. దేశహితమే వాజ్‌పేయ్ అభిమతమన్నట్లుగా ఆయన జీవితాంతం పనిచేశారు ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరి పాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏటా ఇప్పుడు డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా పాటిస్తున్నారు. 2015 మార్చి 27న ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, వాజపేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజపేయికి భారతరత్న ప్రదానం చేయడానికి స్వయంగా ఆనాటి రాష్ట్రపతి
ప్రణబ్ ముఖర్జీ వాజపేయి నివాసానికి తరలి వెళ్ళారు. హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్టభద్రుడైన వాజ్‌పేయ్ అనర్గళ ఉపన్యాసకుడు. చతురోక్తులతో సమ్మోహితులను చేసే రాజకీయ స్రష్ట. 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించి ప్రపంచనేతల ప్రశంసలు పొందారు. వాజపేయి గ్వాలియర్‌లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో 'పూర్తి స్థాయి సేవకుడు' అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయశాస్త్ర విద్యా భ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయమేర్పడింది. 1954లో కాశ్మీరులో కాశ్మీరేతర భారతీయ సందర్శకులను చిన్నచూపు చూస్తున్నారన్న విషయమై నిరసన ప్రకటిస్తూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించి నప్పుడు, వాజపేయి ఆయన వెంటే ఉన్నాడు. ముఖర్జీ ఈ నిరాహారదీక్షా సమయంలోనే కాశ్మీరు జైలులో మరణించాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ

ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీలతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. ఎన్‌డిఎ పార్టీల కూటమితో 1998 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అన్ని పార్టీల కంటే అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈ కాలంలో భావసారూప్యత కలిగిన పార్టీలన్ని కలిసి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌గా యేర్పడ్డాయి. వాజపేయి రెండవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. అయితే ఆనాడే వాజ్‌పేయ్ చేసిన ప్రకటన ఇప్పుడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పటికైనా బిజెపి సంపూర్ణ మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందని ప్రకటించాడు. ఇప్పుడు మోడీ నాయకత్వంలో ఆయన కల నెరవేరింది.

ప్రేమతత్వమే ఏసు మార్గం

క్రీస్తు జన్మించిన రోజునే క్రిస్మస్

విజయవాడ,డిసెంబర్23 ఏసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుంటారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైవస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్. క్రీస్తు జన్మించిన రోజు కావడం వల్లే క్రిస్మస్ జరుపుకుంటున్నారు. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. క్రిస్‌మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండగ. దేవుడు కొలువుదీరేది ఆత్మలో అయితే... దానికి మార్గం- క్రీస్తు బోధించిన ప్రేమతత్వం, కరుణ, క్షమ. 'సంపూర్ణ మానవత్వమే మనిషిని మహాపురుషుడిగా, దైవస్వరూపుడిగా మారుస్తుంది'- ఇదే క్రిస్మస్ పర్వదినం ద్వారా సమస్త మానవాళికి అందే శుభసందేశం. కొంతమంది క్రైస్తవులు డిసెంబర్ 25న, మరికొంత మంది ఆర్థడాక్స్ చర్చిలకు చెందిన క్రైస్తవులు జనవరి 7న క్రిస్టమస్‌ను జరుపుకుంటారు. రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు. నీకు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలి. అతడు దేవుని కుమారుడు' అని చెప్పాడు. నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన క్రైస్తవ మత మూల పురుషుడు. ఇందులో క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్ ('అభిషిక్తుడు') అనే అర్థం వచ్చే పదం నుండి పుట్టిన ముకుటం. ఇది హీబ్రూలో 'మెసయ్యా'కు సమానార్థము కలపదము. రెండువేల సంవత్సరాల క్రితం సంగతి. ఒక అభాగ్యురాలు, సమాజ నిరాపేక్షకు గురైన ఒక స్త్రీ ఆ జనం ఎదుట దోషిగా నిలబడింది. ఆమె చుట్టూ ఉన్నవారి చేతుల్లో రాళ్ళు. పాపం చేసినవారిని రాళ్ళతో కొట్టి చంపడం ఆ దేశంలో ఉన్న దారుణమైన ఆచారం. ఇంతలో వారి మధ్యలోకి ఒక ఆజానుబాహువు వచ్చాడు. ఆయన ముఖంలో తేజస్సు. రాళ్ళతో కొట్టబోతున్నవారు ఒక్కక్షణం ఆగారు. 'మీలో పాపం చేయనివారెవరు? పాపం చేయని వారు ఎవరైనా ఉంటే, ముందుగా వారే రాయి విసరండి' అన్నాడాయన. అంతా ఒక్కసారి వెనుతిరిగారు. వారి చేతుల్లోని రాళ్ళు కింద పడ్డాయి. ఆమె చేతులు జోడించి ఆయన ముందు మోకరిల్లింది. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. పాపం చేసినవారికి శిక్ష విధించడం కాదు. పాపమే మరణించాలి. అలా జరిగితే పాపంలేని మనిషి పాపరహితుడై యేసుక్రీస్తులా మారతాడని దేవుని నమ్మకం. అందుకే నశించిన దాన్ని వెదికి రక్షించే నిమిత్తం ఆయన తన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తును ఈలోకానికి పంపాడని విశ్వసిస్తారు. అలా సమస్త మానవాళి పాపపరిహారార్థం దేవుడు నరుడిగా జన్మించిన పవిత్రమైన రోజే క్రిస్మస్. యేసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలసింది. ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్ళి బాలయేసును దర్శించిన ముగ్గురు జ్ఞానులు పరమానంద భరితులయ్యారు. ఆ సంతోషానికి గుర్తుగా వారు బాలయేసుకు మూడు కానుకలను సమర్పించారు. అవి బంగారము, బోళం, పరిమళ సాంబ్రాణి. వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు, పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది. బోళం సమర్పణకు సూచన. తండ్రి అయిన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ప్రేమతో సమర్పించిన రీతిలో అందరూ ఒకరిపట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి

ఉండటం, ద్వేషాన్ని విడనాడటం క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యం. ఇక ఆనాడు జ్ఞానులు కానుకగా సమర్పించిన పరిమళ సాంబ్రాణిని ఆరాధనకు సూచనగా లేఖనాలు పేర్కొంటాయి. అహంకారంతో అవమానం, వినయ విధేయతలతో జ్ఞానం కలుగు తాయి. నీ కన్నతండ్రి హితోపదేశం విను, నీ తల్లి వృద్ధాప్యంలో ఉంటే ఆమెను నిర్లక్ష్యం చేయకు- ఇవి క్రీస్తు పలికిన అమృత వాక్కులు. తప్పిపోయిన గొర్రె వంటి అమాయక ప్రజలను వెదికి రక్షించేందుకు ఈ లోకంలోకి వచ్చిన ప్రభువుగా ఆయనను కీర్తిస్తారు. ఇందుకు సాదృశ్యంగా ఆయన జన్మించినప్పుడు ఆ శుభవర్తమానం అమాయకులైన గొర్రెల కాపరులకే ముందుగా తెలియడం ఆశ్చర్యానుభూతి కలిగించే విషయం.

కొత్త వేరియంట్ జెఎన్-1దడ

విందులు, వినోదాల్లో జాగ్రత్తలు తప్పనిసరి

హైదరాబాద్,డిసెంబర్23: ఏటా డిసెంబర్ 31 వచ్చిందంటే న్యూ ఇయర్ వేడుకల సందడి జోరుగా ఉండేది. తాజా పరిస్థితుల నేపథ్యంలో కొత్త సంవత్సర వేడుకలపై కొన్ని ఆంక్షలు తప్పేలా లేవు. మందుబాబులు మాత్రం ఇవేమీ లెక్కచేయకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు నగరంలో న్యూ ఇర్ సెలబ్రేషన్స్ కోసం సెలబ్రిటీలు,నటులతో ప్రత్యేక కార్యక్రమాలు.. చేపడుతున్నారు. డీజే సౌండ్లతో యువత డ్యాన్సులు.. కేకుల సందడి,యువత కేరింతలకు రంగం సిద్ధం అవుతోంది. డిసెంబర్ 31 దగ్గర పడుతున్నా క్రమంలో ఓవైపు పోలీసులు హెచ్చరికలు చేస్తున్నారు. మాస్కులు ధరిస్తే మంచిదని వైద్యులు చెబుతున్నారు.ఈపాటికే స్టార్ హోటళ్లు.. ఈవెంట్లు సంస్థలు అర్ధరాత్రి కొత్త సంవత్సర వేడుకలకు రకరకాల ప్యాకేజీలు, ఆఫర్లతో బుకింగ్‌లు మొదలు పెట్టాయి. విందులు, వినోద ఈవెంట్లతో సందడి చేసేందుకు రంగం సిద్ధం చేశారు. కానీ సరిగ్గా కొత్త సంవత్సరం ప్రారంభానికి మరో వారం రోజుల ముందే కొత్త వేరియంట్ సందడి మొదటు పెట్టింది. ఈసారి మరోమారు వైరస్ దడ పుట్టిస్తోంది. ఈసారి కేసులు బాగా తగ్గిపోయి అన్నీ సద్దుమణిగి పోతున్నాయనుకునే లోపు మళ్లీ ఇప్పుడు వణుకుతో వేడుకల ఆశలపై నీళ్లు చల్లేఆ ఉంది.

కరోనాకు ముందు నగరాలతోపాటు, పట్టణాల్లోను స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లు, ఈవెంట్ సంస్థలు విందులు, వినోదాలు భారీగా ఏర్పాటు చేసేవి. ఈయేడు కూడా భారీగానే ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో ప్రభావం తక్కువగా ఉందన్నకారణంగా ఏర్పాట్లు యధావిధిగా సాగుతున్నాయి. కానీ ఇప్పుడు కొత్తగా జెఎన్-1 వేరియంట్ వణికి స్తుండంతో కొత్త సంవత్సర వేడుకల కళ తప్పనుందన్న భావన ఏర్పడింది. ఇప్పటికే స్టార్ హోటళ్ల దగ్గర నుంచి ఓ మోస్తరు రెస్టారెంట్ల వరకు రకరకాల విందులు, వినోదాలు ఏర్పాటు చేసాయి. డీజే బృందాలతోపాటు సినీ నటులను తీసుకువచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. తాజా పరిణామాలతో ఆంక్షలు విధించే అవకాశాలు ఉన్నాయి. కొత్త సంవత్సరానికి మరో వారం రోజులే ఉన్నా తాజా హెచ్చరికలతో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది చూడాలి. ఇప్పుడిప్పుడే అన్ని రంగాలు కోలుకుంటున్నాయి. దీంతో ఈసారి భారీగా న్యూఇయర్ వేడుకలకు అన్ని హోటళ్లు భారీగా ప్రణాళికలు సిద్ధం చేశాయి. కానీ కొత్త ముప్పు అనూహ్యంగా దూసుకుని వచ్చింది. చాపకిందనీరులా వ్యాపిస్తోంది. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిందే నని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కేరళ, కర్నాటక, తమిళనాడుతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా కేసులు నమోదవుతున్నాయి.

సీఎం జగన్ కడప పర్యటన..

ప్రయాణికులకు ఇక్కట్లు

కడప: ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా కడప నగరాన్ని పోలీసులు అష్ట దిగ్బంధనం చేశారు. ఉదయం నుంచే కడపలోకి బస్సులు రాకుండా ఆర్టీసీ యాజమాన్యం దారి మళ్లించింది.

శివారు ప్రాంతాల్లోనే బస్సులు నిలిపేలా ఏర్పాట్లు చేసింది. దీంతో బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. సుదూరాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దాదాపు 10 కి.మీ దూరం ఆటోలో వెళ్లి అక్కడి నుంచి బస్సులు ఎక్కాలని యాజమాన్యం చెబుతుండటంపై వారు విస్తుపోతున్నారు. ముఖ్యమంత్రి వస్తే బస్టాండ్‌ను మూసివేయడం సమంజసమేనా? అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. మూడు రోజులపాటు కడప జిల్లాలో పర్యటించనున్న సీఎం జగన్ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

స్విగ్గీ ఖాతాతో మోసం. రూ.38,000 మాయం..

కొత్త స్కామ్ జాగ్రత్త..

: మార్కెట్లోకి రోజుకో కొత్త రకం సైబర్ నేరాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా దొంగలు మనం ఎలాంటి ఓటీపీలు చెప్పకుండానే డబ్బును కాజేసే కొత్త మార్గాన్ని కనిపెట్టారు.దీంతో మన ప్రమేయం లేకుండానే వేలల్లో సొమ్ము మాయమైపోతోంది.తాజా బెంగళూరుకు చెందిన చెన్నకేశవ అనే వ్యక్తి రూ.38,000 డబ్బును పోగొట్టుకున్నాడు. అతనికి చెందిన లేజీపే లోన్ ఖాతా నుంచి నిందితులు సొమ్ము తస్కరించారు. దీనికోసం వారు చేసిన ప్రయత్నాలతో ఏకంగా బాధితుడి మొబైల్‌కి 10,000 ఓటీపీలు వచ్చాయి. దీనికి తోడు అనేక సార్లు అతనికి ఫోన్లు కూడా వచ్చాయి. అసలు ఈ మోసం చెన్నకేశవ స్విగ్గీ ఖాతా నుంచి జరిగింది. అతనికి రూ.5,345 విలువైన ఫుడ్ ఆర్డర్ చేసినట్లు వాయిస్ కాల్ వచ్చింది.

నిర్ధారించేందుకు రెండు నొక్కాలని, లేకుంటే ఒకటి నొక్కమని అందులో వచ్చింది. దీంతో అతను ఒకటి నొక్కాడు.

గూగుల్ ఉద్యోగుల నెత్తిపై మరో పిడుగు!

ప్రపంచ వ్యాప్తంగా 70 కార్యాలయాలు. 2 లక్షల మంది ఉద్యోగులు. 200 లక్షల కోట్ల కంపెనీగా అవతరించేందుకు అడుగు దూరంలో ఉంది గూగుల్. అయినప్పటికీ మరో మారు భారీ మొత్తంలో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధమైంది.

ఇబ్బడిముబ్బడిగా డబ్బులు సంపాదిస్తున్న టెక్ దిగ్గజం వర్క్ ఫోర్స్ విషయంలో ఎందుకు ఇలా వ్యవహరిస్తోంది.

ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు పడనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా వేలాది మంది ఉద్యోగుల మెడకు గూగుల్ కత్తి వేలాడదీస్తోంది. అందుకు ఏఐ టెక్నాలజీయే కారణం.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్న అద్భుతాలతో ఆహా.. ఓహో అని తెగ సంబరపడిపోతున్నాం. అయితే, ఆ టెక్నాలజీ వినియోగం పెరిగిపోతున్న కొద్ది మనుషుల ఉద్యోగాల మనుగడ కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎలాన్ మస్క్‌లాంటి మహా మేధావులు.

ఈ తరుణంలో గూగుల్ తన యాడ్స్ సేల్స్ యూనిట్ విభాగంలో ఏఐ ఆధారిత ఆటోమెటిక్ డిజైన్ టూల్‌ను వినియోగించేందుకు సిద్ధమైంది. ఫలితంగా మనుషులతో పనిలేకుండా ఆటోమెటిక్‌గా ఏఐ టూల్స్ సాయంతో యాడ్స్‌ను డిజైన్ చేసుకోవచ్చు.

చావు ఎప్పుడో కూడా చెప్పేస్తుందట!

'వాన రాకడ ప్రాణం పోకడ' గురించి కచ్చితంగా చెప్పలేరంటారు. టెక్నాలజీ పుణ్యామా అని ఇప్పుడు వాన గురించి కొంత కచ్చితత్వంతో తెలుసుకోవచ్చు.మరి ప్రాణం సంగతేంటి? ఈ లోటూ తీరుస్తోందికృత్రిమ మేధ.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) టెక్నాలజీ గురించి ఎప్పటి నుంచో వింటూనే ఉన్నాం. కానీ ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రపంచ దేశాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అందుకు ప్రధాన కారణం చాట్‌జీపీటీ. ఈ చాట్‌జీపీటీ టెక్నాలజీతో పాటు అన్నీ రంగాల్లో సమూల మార్పులకు కారణమైంది. అయితే తాజాగా, అదే ఏఐని ఉపయోగించి మనిషి చావు గురించి ముందే తెలుసుకోవచ్చు. అంతేకాదు, ఓ సర్వే ప్రకారం.. ఈ ఏఐ మనిషి మరణంపై 78 శాతం ఫలితాలు నిజమవ్వడం చర్చాంశనీయంగా మారింది.

ప్రత్యేకంగా ఓ అల్గారిథమ్

సైంటిస్ట్‌లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో ఓ అల్గారిథమ్‌ను తయారు చేశారు. దాని ఆధారంగా 'వారు ఎలా జీవిస్తారు. ఎలా మరణిస్తాడు' అనే అంశంపై అంచనా వేశారు.

లైఫ్ 2వీఈసీ పేరుతో

ఓ అధ్యయనం ప్రకారం.. సైంటిస్ట్‌లు ఓ ఏఐ ఆధారిత మోడల్‌ను తయారు చేశారు. చాట్‌జీపీటీ, బింగ్ ఏఐ, గూగుల్ బార్డ్ తరహాలో లైఫ్2వీఈసీ పేరుతో పిలిచే ఈ కృత్రిమ మేధ మృత్యువు ఎప్పుడు ముంచుకొస్తుందో ముందే పసిగట్టేస్తుంది.

6లక్షల మంది మరణాల గురించి

మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లో శిక్షణ పొందిన టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ డెన్మార్క్ (%ణుఖ%), యూఎస్ రిసెర్చర్లు ఏఐ ఆధారిత డెత్ ప్రిడెక్టర్‌ను అభివృద్ధి చేశారు. అనంతరం సుమారు 6 లక్షల మంది ఆదాయం,వృత్తి, పుట్టిన ప్లేస్, రోడ్డు ప్రమాదాలు



ఏమైనా జరిగాయా? ప్రెగ్నెన్సీ హిస్టరీ ఇలా రకరకాలుగా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. అనంతరం వారి మరణంపై అంచనాల్ని వెలుగులోకి తెచ్చింది.

వారి మరణాలకు కారణం

ఇందులో కొందరు త?్వరగా మరణిస్తారని.. అందుకు గల కారణాల్ని వివరించింది. దీనికి ముందుగా మరణానికి దారితీసే కొన్ని కారణాలు ఇలా ఉన్నాయి. మగవారు కావడం, మానసిక ఆరోగ్యం, స్కిల్డ్ వర్కర్లు, ఎక్కువ జీతం, కంపెనీల్లో నాయకత్వ పాత్ర పోషించడం వంటి కారణాలే ముందస్తు మరణాలకు కారణమని తెలిపింది.

లైఫ్2వీఈసీని ఎలా అడగాలి?

యూజర్లు చాట్‌జీపీటీని ఓపెన్ చేసి అందులో కావాల్సిన కోడింగ్ గురించి లేదంటే ఏదైనా చరిత్ర గురించి ఎలా అడుగుతామో.. ఈ లైఫ్ 2 వీఈసీలో మరణం ఎప్పుడు? వంటి ప్రశ్నలు అడగొచ్చు.

8 ఏళ్లపాటు ట్రైనింగ్

రీసెర్చర్లు ఈ లైఫ్2వీఈసీ మోడల్‌కు 2008 నుంది 2016 వరకు డేటాపై శిక్షణ ఇచ్చారు. జనాభా డేటా ఆధారంగా ముందుగా అంచనా వేసినట్లుగానే 2020 నాటికి మూడు శాతం కంటే ఎవరు మరణించారో సరిగ్గా అంచనా వేసింది. సున్నిత మైన అంశం కాబట్టి మరణాల డేటాను మాత్రం అందుబాటులో ఉంచడం లేదేని ప్రొఫెసర్ సునే లెహ్మాన్ చెప్పారు.

ఆర్సీబీకి ఆడాలనేది నా కల..

ఇప్పుడిలా: కేఎల్ రాహుల్

టీమిండియా స్టార్ బ్యాటర్, లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలైన నాటి నుంచి తాను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆడాలని కలగన్నట్లు తెలిపాడు.

అందుకు తగ్గట్లుగానే ఆర్సీబీ తనకు అవకాశాలు కూడా ఇచ్చిందని గత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు.

కాగా 2013లో ఆర్సీబీ తరఫున ఐపీఎల్‌లో అడుగుపెట్టిన కర్ణాటక బ్యాటర్ కేఎల్ రాహుల్.. ఆ మరుసటి ఏడాది టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా సేవలు అందిస్తూ వైస్ కెప్టెన్ స్థాయికి ఎదిగాడు.

తాజాగా సౌతాఫ్రికా పర్యటనలో టీమిండియా వన్డే జట్టుకు సారథిగా వ్యవహరించి సిరీస్ గెలిపించాడు. తదుపరి టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్‌లో చాలా కాలం పాటు పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే, ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయాడు.ఈ క్రమంలో ఐపీఎల్-2022 సందర్భంగా క్యాష్ రిచ్ లీగ్‌లో ఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్ జెయింట్స్‌కు నాయకుడిగా ఎంపికయ్యాడు. అయితే, గత రెండు సీజన్లలో లక్నో ప్లే ఆఫ్స్ చేరగలిగింది కానీ.. ఫైనల్ వరకు కూడా రాలేకపోయింది. ఐపీఎల్-2024లోనైనా సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా ఎస్‌జీ క్రికెట్‌కు కేఎల్ రాహుల్ ఇచ్చిన ఇంటర్వ్యూలోని వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. " నేను యువకుడిగా ఉన్న సమయంలో నా ప్రతిభను నిరూపించుకునేందుకు ఆర్సీబీ నాకు అవకాశాలు ఇచ్చింది.

బెంగళూరుకు చెందిన నాకు.. ఐపీఎల్ మొదలైన నాటి నుంచే ఆర్సీబీకి ఆడాలనే కోరిక ఉండేది. అందుకు తగ్గట్లుగానే కొన్నేళ్లపాటు ఆ జట్టుకు ఆడే అవకాశం లభించింది. ఆర్సీబీ ఎల్లప్పుడూ నా హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుంది" అని కేఎల్ రాహుల్ పేర్కొన్నాడు. కాగా ఆర్సీబీ కూడా ఐపీఎల్‌లో ఇంత వరకు ఒక్కసారి కూడా విజేతగా నిలవలేదన్న విషయం తెలిసిందే.

ఈ ఏడాది వన్డేల్లో అత్యధిక పరుగుల చేసిన టాప్-10 బ్యాటర్లు వీరే..

టాప్‌లో ఎవరున్నారో తెలుసా?

మరో వారం రోజుల్లో 2023 సంవత్సరానికి తెరపడనుంది. 2024కు గ్రాండ్‌గా వెల్కమ్ పలికేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అదే సమయంలో 2023లో జరిగిన కొన్ని మధుర క్షణాలను కొంతమంది గుర్తుకు తెచ్చుకుంటున్నారు.

అందులో క్రికెట్ అభిమానులు కూడా ఉన్నారు. స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోడం ఈ ఏడాది అత్యంత చేదు జ్ఞాపకమని చెప్పుకోవచ్చు. అయితే ప్రపంచ కప్ గెలవకపోయినా వ్యక్తిగతంగా పలు రికార్డులు నెలకొల్పారు టీమిండియా బ్యాటర్లు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు శుభ్ మన్ గిల్, ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్ తదితర యువ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేశారు. ఈ ఏడాది వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 3 ఆటగాళ్లు భారత క్రికెటర్లే కావడం విశేషం. అందులోనూ భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్‌కి ఈ ఏడాది చాలా ప్రత్యేకమైనది. గిల్ ఈ ఏడాది భారీగా పరుగులు చేశాడు. వన్డే క్రికెట్‌లో విరాట్ కోహ్లీ, భారత కెప్టెన్ రోహిత్ శర్మలను అధిగమించీ మరి రన్స్ చేశాడు. గిల్ ఈ ఏడాది మొత్తం 29 మ్యాచ్‌లు ఆడి 1584 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 9 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఈ ఏడాది అత్యధిక పరుగులు చేసిన ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్ గిల్ కావడం విశేషం.

ఈ జాబితాలో భారత దిగ్గజం విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు. ఈ ఏడాది మొత్తం 27 వన్డేలు ఆడిన కోహ్లీ 1377 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 8 అర్ధసెంచరీలు ఉన్నాయి, ఈ ఏడాది వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా కూడా కోహ్లీ నిలిచాడు.

ఈ జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ మొత్తం 27 వన్డేలు ఆడి 1255 పరుగులు చేశాడు. రోహిత్ ఈ ఏడాది 2 సెంచరీలు, 9 అర్ధసెంచరీలు చేశాడు. ఇక న్యూజిలాండ్ ఆటగాడు డెరెల్ మిచెల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ సంవత్సరం ఆడిన 26 మ్యాచ్‌లు ఆడిన మిచెల్ 1204 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 3 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక ఐదో స్థానంలో శ్రీలంక ఆటగాడు పతుమ్ నిస్సాంక ఉన్నాడు. ఈ ఏడాది 29 వన్డే మ్యాచుల్లో 1151 రన్స్ చేశాడీ లంక బ్యాటర్. ఇందులో 2 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆరో ప్లేస్‌లో పాకిస్తాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్, ఏడో స్థానంలో కేఎల్ రాహుల్, 8వ ప్లేస్‌లో ఐడెన్ మర్కరమ్, తొమ్మిదో స్థానంలో మహ్మద్ రిజ్వాన్, పదో ప్లేసులో విల్ యంగ్ ఉన్నారు.

కాళ్లకు ప్యాడ్స్ లేకుండానే క్రీజులోకి వచ్చిన హరీస్ రౌఫ్.. వీడియో వైరల్

: పాకిస్తాన్ స్టార్ బౌలర్ హరీస్ రౌఫ్ మరోసారి వార్తలలో నిలిచాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో మెల్‌బోర్న్ స్టార్స్ తరఫున ఆడుతున్న హరీస్..శనివారం లావింగ్‌టన్ స్పోర్ట్స్ ఓవల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కాళ్లకు ప్యాడ్స్, తలకు హెల్మెట్, చేతులకు గ్లవ్స్ లేకుండానే క్రీజులోకి వచ్చాడు. అయితే అంపైర్ అందుకు అంగీకరించలేదు. కాళ్లకు ప్యాడ్స్ లేకుండా నాన్ స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న హరీస్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. వివరాల్లోకెళ్తే.. బిగ్‌బాష్ లీగ్‌లో సందర్భంగా మెల్‌బోర్న్ స్టార్స్ %--% సిడ్నీ థండర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో హరీస్ రౌఫ్ ఆఖరి ఓవర్లో చివరి బంతికి బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. డేనియల్ సామ్స్ వేసిన 19వ ఓవర్లో ఐదో బంతికి స్టెకెటె ఔటయ్యాక హరీస్ రౌఫ్ ఆఖరి బ్యాటర్‌గా వచ్చాడు. ఎలాగూ తాను బ్యాటింగ్ చేయబోయేది లేదు గనక ఇంతమాత్రానికి ప్యాడ్స్, గ్లవ్స్, హెల్మెట్ ఎందుకని అనుకున్నాడో గానీ ఖాళీ బ్యాట్ పట్టుకుని గ్రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. అయితే దీనికి ఫీల్డ్ అంపైర్ అనుమతించలేదు. బ్యాటర్‌కు కనీస రక్షణ అవసరమని అభ్యంతరం వ్యక్తం చేయడంతో హరీస్ ఎట్టకేలకు గ్లవ్స్, హెల్మెట్ తెచ్చుకుని ఆదరాబాదరాగా నాన్ స్ట్రయికర్ ఎండ్‌లో నిలబడ్డాడు.

ఖాన్.సార్" అడ్డాలో ఎగిరిన డైనో సర్ జెండా

డిసెంబర్ 21న కింగ్ ఖాన్ నటించిన డంకీ, డిసెంబర్ 22న డైనోసర్ ప్రభాస్ నటించిన సలార్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి అనగానే ఇండియాస్ బిగ్గెస్ట్ క్లాష్ జరగబోతుంది అనే మాట ఇండియా మొత్తం వినిపించింది.

ఈ ఎపిక్ క్లాష్ గురించి చాలా మంది చాలా రకాలుగా అనుకున్నారు కానీ వార్ ని కంప్లీట్ గా వన్ సైడ్ చేసేసాడు ప్రభాస్. సలార్ సీజ్ ఫైర్ సినిమాతో షారుఖ్ ని ఓవర్ షాడో చేసేసాడు ప్రభాస్. షారుఖ్ ని కెరీర్ పీక్ స్టేజ్ లో ఉండగా ఓవర్ షాడో చెయ్యడం అనేది చిన్న విషయం కాదు. బాలీవుడ్ స్టార్ హీరోల వలన కూడా కానిది ప్రభాస్ చేసి చూపించాడు. డంకీ సినిమా రిలీజ్ కి ముందు నార్త్ లో థియేటర్స్ కి కబ్జా చేసినంత పని చేసారు. నార్త్ లో మల్టీప్లెక్స్ నుంచి నేషనల్ చైన్స్ కి చెందిన సింగల్ స్క్రీన్స్ వరకూ అన్ని సెంటర్స్ లో సలార్ కి థియేటర్స్ ఇవ్వలేదు. దీంతో సోషల్ మీడియాలో పెద్ద రచ్చనే జరిగింది.

థియేటర్స్ దొరకని దగ్గర నుంచి డంకీ సినిమాని తీసేసి సలార్ కి కేటాయించే వరకూ తెచ్చాడు ప్రభాస్. డంకీ డే 1 60 కోట్లైతే ప్రభాస్ అంతకు మూడింతలు కలెక్ట్ చేసాడు. సెకండ్ డే అయితే షారుఖ్ అడ్డా అయిన నార్త్ లో డంకీ సినిమాకి కేవలం 16% ఆకుపెన్సీ మాత్రమే వచ్చింది. మండేకి ఆల్మోస్ట్ అన్ని సెంటర్స్ లో డంకీ సినిమాని సలార్ రీప్లేస్ చేయడం గ్యారెంటీగా కనిపిస్తోంది. షారుఖ్ ని ప్రైమ్ టైమ్ లో తన ఏరియాలోనే బీట్ చేసి ప్రభాస్ యునానిమస్ గా ఇండియన్ బాక్సాఫీస్ కింగ్ గా నిలిచాడు. ఇకపై బాలీవుడ్ హీరోలు ప్రభాస్ తో క్లాష్ కి ఎవరైనా రావాలంటే బాగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారేమో.



సలార్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అదుర్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'సలార్. దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. అయితే ప్రశాంత్‌నీల్ సినిమాలలో పాటల కంటే బీజీఎం(బ్యాక్ గ్రౌండ్ స్కోర్)కే ఎక్కువ క్రేజ్ ఉంటుదన్న విషయం తెలిసిందే. కేజీఎఫ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించడానికి కూడా ముఖ్య కారణం బీజీఎం. రాఖీ ఎలివేషన్ అప్పుడు అయిన, గరుడ ఎంట్రీ సీన్ అయిన సినిమాను నడిపించింది బీజీఎం అని చెప్పకతప్పదు.

ఇదిలావుంటే.. లేటెస్ట్‌గా వచ్చిన సలార్‌లో కూడా బీజీఎం ప్రధాన బలంగా పనిచేసింది. ముఖ్యంగా ప్రభాస్ ఎంట్రీ బీజీఎం గూస్ బంప్స్ తెప్పిచింది.

ఇక ఈ సినిమాకు ప్రధాన బలమైన బీజీఎంను తాజాగా చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. 'సౌండ్ ఆఫ్ సలార్' పేరుతో ఈ వీడియోను విడుదల చేయగా.. రవి బస్రూర్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ అద్భుతమైన సౌండ్ ట్రాక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

డియర్ దేవా..బాక్సాఫీస్ ఫైర్

సలార్‌పై చిరు ప్రశంసలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సలార్ భారీ అంచనాల నడుమ శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా చూసేందుకు బారులుతీరున్నారు. అయితే ఈ సినిమా చూసిన మెగాస్టార్ చిరంజీవి సలార్‌పై ప్రశంసలు కురిపించాడు. డియర్ దేవా (ప్రభాస్)కి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. సలార్ సీజ్ ఫైర్ బాక్సాఫీస్ వద్ద అదరగొడుతుంది. అద్భుతమైన సినిమాను తెరకెక్కించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ కు కుడోస్. పృథ్విరాజ్ సుకుమారన్, శృతి హాసన్, జగపతి బాబు ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. మిగతా టెక్నీకల్ టీం అంతా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రతి ఒక్కరికీ అభినందనలు అంటూ చిరు ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ మూవీకి చిరు రివ్యూ ఇవ్వడంతో ప్రభాస్ ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు.

సలార్ మొదటిరోజు కలెక్షన్స్ టాప్

'సలార్' మొదటి రోజు కలెక్షన్ల విషయానికి వస్తే, ప్రభాస్ బాక్స్ ఆఫీస్ దగ్గర తన సత్తా మరోసారి చూపించాడు అని అర్థం అవుతోంది. నైజాం కింగ్ ఎవరంటే ప్రభాస్ అని టక్కున చెప్పేస్తారు, ఆలా వున్నాయి 'సలార్' మొదటి రోజు కలెక్షన్స్. నైజాం ఏరియాలో మొదటి రోజు సలార్ రూ.22.55 కోట్ల షేర్ కలెక్టు చేసి అల్ టైమ్ రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో 'ఆర్ఆర్ఆర్' రూ.23.35 కోట్ల షేర్ తో అగ్రస్థానంలో వుంది. అయితే 'ఆర్ఆర్ఆర్' మల్టీ స్టారర్ సినిమా అందులో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరు కథానాయకులు, రాజమౌళి దర్శకుడు. ఈ 'సలార్' సినిమా మొత్తం ప్రభాస్ పవర్ మీదే నడిచింది, రెండో స్థానంలో నిలిచింది, ప్రభాస్ సత్తా ఏంటో తెలిసింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ సినిమా సుమారు రూ.40 కోట్ల షేర్ కలెక్టు చేసినట్టుగా ట్రేడ్ అనలిస్ట్స్ చెపుతున్నారు. అలాగే ప్రపంచం మొత్తం మీద ఈ సినిమా సుమారు రూ.95 కోట్ల షేర్ కలెక్టు చేసి నెంబర్ వన్ సినిమాగా నిలిచిందని చెపుతున్నారు. గ్రాస్ పరంగా చూసుకుంటే ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.180 కోట్లు కలెక్టు చేసిందని అంటున్నారు.

ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై చెర్రీ దంపతులు

టాలీవుడ్ మెగా హీరో రామ్ చరణ్ దంపతులు మరో అరుదైన ఘనత సాధించారు. తాజాగా వీరిద్దరూ ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చారు. అయితే ఇప్పటివరకు ఏ టాలీవుడ్ జంట ఇలా ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించలేదు. మొదటిసారి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు రామ్ చరణ్ దంపతులు. దీంతో మెగా ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు. ప్రస్తుతం

ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. ఫోర్బ్స్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో భాగంగా ఈ ఫొటో షూట్ జరుగగా.. సూపర్ కపుల్ అంటూ కవర్ పేజీపై క్యాప్షన్ ఇచ్చారు. ఈ ఫొటోలో పింక్ కలర్ డిజైనర్ డ్రెసుల్లో చరణ్, ఉపాసన ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రామ్ చరణ్. ఉపాసనల లవ్ స్టోరీ, వైవాహిక జీవితంలో ఒకరినొకరు ఎలా సపోర్ట్ చేసుకుంటున్నారు. క్లీంకార వారి జీవితంలోకి వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు ఈ మెగా జంట.